నేటి దినపత్రిక
సూర్య
కర్నూలు | నంద్యాల
మంగళవారం | 07 నవంబర్ 2023 పేజీలు 8

### నిబంధనల ప్రకారం లైసెన్సులు
# మంజూరు చేయాలి

◆ కర్నూలు జిల్లా కలెక్టర్ జి.సృజన


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** రానున్న దీపావళి పండుగను సురక్షితమైన వాతావరణంలో జరుపుకునేందుకు బాణసంచ స్టాల్స్‌ను ఏర్పాటు చేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎక్స్‌ప్లోజివ్ యాక్ట్ ప్రకారం లైసెన్సులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా దీపావళి పండుగ సందర్భంగా జిల్లా, మండల స్థాయిలో దుకాణాలు ఏర్పాటు చేయనున్న బాణసంచ దుకాణాల ఏర్పాటుకు సంబంధించి తీసుకోవాల్సిన మిగతా 2లో

### స్థానికంగా ఉపాధి
# కరువాయే...

**కదిలిన వలస బండి**

**పొట్టకూటి కోసం పట్నం బాట పట్టిన పల్లెజనం**

**తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణం**

**కౌతాళం, మేజర్‌న్యూస్:** ఓ వైపు వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు విలయ తాండవం చేస్తోంది. దీంతో రైతులకు, వ్యవసాయ కూలీలకు పని లేకుండా పోయింది. రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోవడంతో అటు రైతన్నలు దిగాలు చెందుతున్నారు. నలుగురికి ఉపాధి చూపించే రైతన్నలే నేడు వలస బాట పడుతున్నారు. వ్యవసాయ కూలీలకు పనులు స్థానికంగా లేకపోవడంతో తట్టాబుట్టా సర్దుకొని వలసబాట పడుతున్నారు. రోజూ పదుల సంఖ్యలో ఊళ్లు ఖాళీ అవుతున్నాయి. వందల సంఖ్యలో కుటుంబాల వాహనాల్లో పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఫలితంగా పల్లెలు బోసి పోతున్నారు. ఏ ఇంటిని చూసినా తాళాలు దర్శనమిస్తున్నాయి. కులవృత్తులు లేక చిరువ్యాపారం చిన్నబోతోంది. పల్లెల్లో వృద్ధులు, చిన్నారులు మినహా ఎవరూ కనిపించడం లేదు. దీనికి మిగతా 2లో


వలస వెళ్లేందుకు వాహనంలో కూర్చొన్న వ్యవసాయ కూలు

### అనుమతులా...
# మాకవసరం లేదు..!

- కొండల్ని పిండి చేసేస్తాం... మాకు అడ్డొచ్చేదెవ్వరూ..?
- ఇటు రెవెన్యూ... అటు మైన్స్ యంత్రాంగ మౌనంపై అనుమానాలు..?
- తహాశీల్దార్ కార్యాలయానికి అతి సమీపంలో ఎర్రమట్టి తవ్వకాలు
- ప్రతిరోజు వందల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లలో అక్రమంగా తరలిపోతున్న ఎర్రమట్టి
- మంత్రి ఇలాఖాలో అసలేం జరుగుతోంది..?

జేసిబి యంత్రంతో ఎర్రమట్టిని ట్రాక్టర్‌కు తోడేస్తున్న వైనం


**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** ప్రకృతి సిద్ధంగా ఏర్పడిన కొండలు, కోనలు, వాగులు, వంకలు నేడు కొందరి అక్రమార్జనకు కేంద్రబింధువులుగా మారాయి. మరికొందరికి నిత్యం కాసులు కురిపించే అక్షయపాత్రలుగా మిగిలిపోతున్నాయి. ప్రకృతి ప్రసాదించిన కొండలను, కోనలను, వంకలను, వాగులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. కాని మారుతున్న సమాజంలో, జరుగుతున్న మార్పులకు కొందరు అక్రమార్కులు వారి స్వార్థం కోసం ప్రకృతిని నాశనం చేస్తున్నారు. ఎంతో విలువైన ఎర్రమట్టిని కొందరు అక్రమార్కులు ఎటువంటి అనుమతులు, ఎవ్వరి ఆదేశాలు లేకుండానే ప్రతిరోజు వందల సంఖ్యలో టిప్పర్లతో, ట్రాక్టర్లతో ఇష్టానుసారంగా తోడేస్తూ, కొండను సైతం పిండేస్తున్నారు. ఇదేమని వారిని ప్రశ్నించాల్సిన సంబందిత అధికార యంత్రాంగం గాని, అందుకు ఏర్పాటు చేసిన అధికారులు గాని గప్‌చుప్‌గా ఉండటంపై పలు అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఇదంతా ఎక్కడో పక్క జిల్లాలోనో, పక్క రాష్ట్రంలోనో కాదు మన డోన్ నియోజకవర్గంలోని ప్యాపిలి మండల కేంద్రంలో జరిగిన, నిత్యం జరుగుతున్న సంగతి. ప్యాపిలి తహాశిల్దార్ కార్యాలయా నికి అతి సమీపంలో, కస్తూరిబా హాస్టల్ దగ్గర ఉన్నటు వంటి, ప్రకృతి సిద్దంగా మిగతా 2లో

### ప్రజల ఆశీస్సులతోనే
# బేతంచెర్ల అభివృద్ధి : బుగ్గన

- బిపి శేషారెడ్డి విగ్రహం ఆవిష్కరణ
- రూ.28 కోట్లతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారుల పైలాన్‌ల ఆవిష్కరణ

**బేతంచెర్ల, మేజర్‌న్యూస్ :** ప్రజల ఆశీస్సులతోనే 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా, 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలవడంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆర్థిక శాఖ మంత్రిగా పదవి ఇవ్వడంతో బేతంచెర్ల అభివృద్ధి మిగతా 2లో


సమావేశంలో మాట్లాడుతున్న బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి


వేటగాళ్ళను అరెస్టుచేసి నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్న పోలీసులు

### వేటగాళ్లు అరెస్టు...
# నాటు తుపాకులు స్వాధీనం

- అక్రమంగా తుపాకులు కలిగి ఉంటే కఠిన చర్యలు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** అడవి జంతువులను వేటాడుతున్న ఆరుమంది వేటగాళ్ళను వారి నుంచి 6 నాటుతుపాకులు, 6 లీటర్ల

# వైకాపాకు భారీ షాక్

◆ జనసేనలో చేరిన ఇరిగెల బ్రదర్స్

**ఆళ్లగడ్డ, మేజర్‌న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గంలో వైకాపాకు భారీ షాక్ తగిలింది. ఆళ్లగడ్డ నియోజకవర్గ వైకాపా నాయకులు ఇరిగేల రాంపుల్లారెడ్డి, సోదరులు ఇరిగెల రామచంద్రారెడ్డి, ఇరిగెల సూర్యనారాయణరెడ్డి, ఎస్.లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథ్ రెడ్డి, ఇరిగెల ప్రతాప్ రెడ్డిలు జనసేనాని పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను ఇరిగెల బ్రదర్స్ కలిశారు. వారికి పార్టీ కండువా కప్పి పవన్ కళ్యాణ్ వారిని సాదరంగా ఆహ్వానించారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేయాలని మిగతా 2లో


నాదెండ్ల మనోహర్ తో ఇరిగెల సోదరులు

సూర్య

మంగళవారం | 07 నవంబర్ 2023

## స్థానికంగా ఉపాధి కరువాయే...

(మొదటిపేజీ తరువాయి)



మూటాముల్లా సర్దుకొని వాహనంలో ఉంచిన దృశ్యం

ప్రధాన కారనంగా స్థానికంగా ఉపాధి లేకపోవడమే. వర్షాభావ పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మండలంలోని లక్ష్మమ్మగుడి ప్రాంతం నుంచి సోమవారం దాదాపు 20 కుటుంబాలు తట్టాబుట్టా సర్దుకొని తెలంగాణకు వలస వెళ్లారు.

## నిబంధనల ప్రకారం లైసెన్సులు మంజూరు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ జి.సృజన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాణసంచ స్టాల్స్ ఏర్పాటు చేయడానికి లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా నేర చరిత్ర ఉందా లేదా అని వెరిఫై చేయాలన్నారు. ప్రతిస్టాల్ దగ్గర 100లీటర్ల సామర్థ్యం ఉన్న డ్రమ్ముల్లో నీటిని ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేసి దీపావళి పండుగ సజావుగా నిర్వహించే విధంగా చూసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ బాణాసంచా దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునే వారిపై క్రిమినల్ కేసులు ఏమైనా ఉన్నాయా లేదా అని పరిశీలిస్తామన్నారు. బాణసంచ దుకాణాలకు దూరంగా వెహికల్ పార్కింగ్ ఉండేలా చూడాలన్నారు. అదే విధంగా మసీదు, చర్చి, దేవాలయం దగ్గర ఎటువంటి బాణసంచ పేల్చకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ భార్గవతేజ, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్, డీఆర్‌వో మధుసూధన్, కర్నూలు ఆర్డీవో హరిప్రసాద్, పత్తికొండ ఆర్డీవో రామలక్ష్మి, సెక్షన్ సూపరింటెండెంట్ రామాంజనమ్మ, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## వైకాపాకు భారీ షాక్

(మొదటిపేజీ తరువాయి)



పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన ఇరిగెల బ్రదర్స్

పవన్ కళ్యాణ్ వారికి సూచించారు. జనసేనలో చేరిన సందర్భంగా ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జనసేన ను బలోపేతం చేసి మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. జన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, తమ కార్యకర్తలతో త్వరలో సమావేశం ఏర్పాటు చేసి దిశా దశ నిర్ణయిస్తామన్నారు. కాగా అటు అంగ బలం,ఇటు ఆర్థిక బలమున్న ఇరిగెల సోదరులు జనసేనలో చేరడం ఆళ్లగడ్డ రాజకీయంలో చెప్పుకోదగ్గ అంశంగా మారింది. రానున్న రోజుల్లో ఆల్లగడ్డ రాజకీయాలు మారనున్నాయి.

## బంద్‌ను విజయవంతం చేయండి

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్:** కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు, విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 8వతేదీన చేపట్టిన విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయాలని రాయలసీమ విద్యార్థి పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రవికుమార్ పిలుపునిచ్చారు. సోమవారం ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ రాయలసీమ అభివృద్ధికి ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ కోసం కొబ్బరికాయలు కొట్టడం తప్ప జరిగిన పనులు శూన్యమన్నారు. వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న బంద్‌కు ఆర్‌వీపీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. అనంతరం బంద్‌కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో శివయోగి, కురువ మధు, మురళీక్రిష్ణ, పవన్, వెంకటేష్, ఉదయ్, అక్తర్, బాలాజీ, షేక్షా, అఖిల్‌గౌడ్, వంశీ, సుధీర్ పాల్గొన్నారు.

# ప్రజల ఆశీస్సులతోనే బేతంచెర్ల అభివృద్ధి : బుగ్గన

(మొదటిపేజీ తరువాయి)



సాధ్యమైందని డోన్ నియోజకవర్గం మోడల్ నియోజకవర్గంగా అభివృద్ధి చేశానని హెచ్ కొట్టాల బహిరంగ సభలో ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అంతకు ముందు కర్నూల్ ,నంద్యాల సర్కిల్ లో బి.పి శేషారెడ్డి విగ్రహన్ని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానందారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త బుగ్గన సంజీవ రెడ్డి,చైర్మెన్ సి.హెచ్ చలం రెడ్డి,ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డిలు ఆవిష్కరించారు. రూ 28 కోట్లతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారుల పైలాన్‌లను ఆవిష్కరించారు. అందులో రూ.19.20 కోట్లతో కాల్వ–బేతంచెర్ల–బనగానపల్లి రహదారి 6.8 కి.మీ మేర నిర్మాణం మరియు,రూ.8.20 కోట్లతో 3.4 కి.మీ బేతంచెర్ల–డోన్ మేర నాలుగు లైన్ల రహదారి విస్తరణ ప్రారంభించారు. అనంతరం బేతంచెర్ల నుంచి హెచ్.కొట్టాల గ్రామం వరకూ 7కి.మీ పాదయాత్ర చేయడంతో పాదయాత్రకు సంఘీభావంగా పెద్ద ఎత్తున ఆయా గ్రామాల ప్రజలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు. మార్గ మధ్యలో డా.బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి,విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేలాదిమందికి జీవనాధారమైన నాపరాయి పరిశ్రమకు 5శాతం జీఎస్టీ సాధించినందుకు మంత్రి బుగ్గనకు పారిశ్రామికవేత్తలు కృతజ్ఞతలు తెలిపారు.



**హెచ్.కొట్టాలలో రూ.1.15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం**

హెచ్.కొట్టాల గ్రామంలో రూ.1.15 కోట్లతో నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థిక మంత్రి మాట్లాడుతూ వాటర్ గ్రిడ్ పథకంతో రూ.330 కోట్లతో గోరుకల్లు రిజర్వాయర్ నుండి బేతంచెర్ల, డోన్, ప్యాపిలి మండలాలకు త్వరలోనే నీటి సరఫరా ప్రారంభమవుతుందని అన్నారు. వైఎస్ఆర్ పాలనలో కులం మతం ప్రాంతం రాజకీయాల అతీతంగా అభివృద్ధిని సంక్షేమాన్ని చేస్తున్నామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తమ ఓటు నిర్ణయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

### వేటగాళ్లు అరెస్టు...

## నాటు తుపాకులు స్వాధీనం

(మొదటిపేజీ తరువాయి)

నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ నాగభూషన్ తెలిపారు. సోమవారం సిఐ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ నాగభూషన్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి రఘువీరా రెడ్డి,డిఎస్పి శ్రీనివాసరావు సూచనల మేరకు ఆత్మకూరు ఎస్ఐలు కృష్ణమూర్తి, నారాయణ రెడ్డి, వెలుగోడు ఎస్ఐ వెంక ట ప్రసాద్, సిబ్బందితో కలిసి ఆదివారం రాత్రి వెలుగోడు అటవీ ప్రాంతంలో దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. వెలుగోడు అటవీ ప్రాంతంలో వేటగాళ్లు బృందంగా ఏర్పడి అడవి జంతువులను వేటాడుతూ వాటి మాంసాన్ని రూ. 500కు పైగా గ్రామాల్లో విక్రయిస్తున్నారని అన్నారు. ఎస్పి, డిఎస్పిలకు రాబడిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన పీట్ల వెంకటేశ్వర్లు, ఈశమ్ ప్రతాప్, పీట్ల మహేష్, పీట్ల ఈరన్న, సంపంగి రాఘవేంద్ర, కొత్తరామాపురం గ్రామానికి చెందిన కుంచల శివలను అటవీ ప్రాతంలో వేటకు వెళ్తుండగా వెలుగోడు అటవీ సమీప ప్రాంతం గట్టు తాండా వద్ద అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి 6నాటు తుపాకులు , 6 లీటర్ల నాటుసారా స్వాధీనం



నాటుతుపాకులను చూపిస్తున్న పోలీసులు

చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఎవ్వరైన అక్రమంగా తుపాకులు కలిగి ఉంటే వాటిని పోలీసులకు అప్పగించాలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సాహసోపేతంగా వేటగాళ్ళను అరెస్టు చేసిన ఆత్మకూరు, వెలుగోడు పోలీసులను ఎస్పి అభినందించారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐలు కృష్ణమూర్తి, నారాయణ రెడ్డి, వెలుగోడు ఎస్ఐ వెంక టప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నయం చూపించాలి



సమస్యలు స్వీకరిస్తున్న కమిషనర్

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్:** నగరంలోని చిన్నపార్కు దగ్గర ఉన్న ఫుట్‌పాత్ మీద అనేక సంవత్సరాలుగా షాపులను ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నామని, త్వరలో చిన్నపార్కు తెరుస్తున్నామని, పార్కింగ్ కోసం షాపులను ఖాళీ చేయాలని అధికారులు తెలిపారని, ప్రత్యామ్నయం చూపించి షాపులను తొలగించాలని ఫుట్‌పాత్ దుకాణదారులు కమిషనర్ భార్గవతేజను కోరారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రశేఖర్‌నగర్, వడ్డెగేరి, వాసవినగర్, చల్లావీధి, విఠల్‌నగర్ తదితర కాలనీల్లో డ్రైనేజీ కాలువల ఏర్పాటు, తాగునీటి సమస్య, సీసీరోడ్లను వేయాలని ఆయా కాలనీవాసులు డిమాండ్ చేసినట్లు తెలిపారు. పెన్షన్‌కు పునరుద్ధరించి మమ్మల్ని ఆదుకోవాలని ధర్మపేట వాసి కోరారన్నారు. ఇంటి పన్ను ఎక్కువగా వస్తుందని, వాటిని తగ్గించి ఆదుకోవాలని జోహరాపురం వాసి కోరినట్లు తెలిపారు. స్పందనలో వచ్చిన సమస్యలపై సంబంధితాధికారులు తక్షణమే స్పందించి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వేణుగోపాల్, డీసీపీ మోహన్‌కుమార్, మేనేజర్ చిన్నరాముడు, ఎంహెచ్‌వో విశ్వేశ్వరరెడ్డి, శానిటరీ సూపర్‌వైజర్ నాగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమతులా... మాకవసరం లేదు..!

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పడినటువంటి కొండగా ఉన్న ఎర్రమట్టిని మండలానికి చెందిన కొందరు అక్రమార్కుల చేతివాటం గురించే చెప్పడం జరుగుతుంది. నిత్యం కొండను తవ్వేస్తూ, వందల సంఖ్యలో టిప్పర్లతో, ట్రాక్టర్ల ద్వారా ఇష్టానుసారంగా కొండను పిండేస్తూ, తహశిల్దార్ కార్యాలయం ముందు ఎర్రమట్టితో వాహనాలు తరలిపోతున్నా తహశిల్దార్, సంబందిత అధికారులు అడ్డుకోకపోవడం దారుణమనే చెప్పాలి. గతంలో అధికారులకు ఈ విషయాన్ని తెలియజేసినా, అందుకు సంబందించిన చర్యలు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందనే చెప్పాలి. ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తూ కొందరు అక్రమార్కులు కోట్లు గడిస్తూ, ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్నారు. ప్యాపిలి పట్టణంలో నిత్యం కృత్యంగా జరుగుతున్న ఈ అవినీతి ఎర్రమట్టి తరలింపును ఎవ్వరు అడ్డుకోకపోవడంతో ప్రజలు సైతం అలా చూస్తూ ఉండిపోవాల్సిన పరిస్థితి. ఈ విషయాన్ని రెవెన్యూ, మైన్స్ అధికారులకు చెబితే, మాకు సంబందం లేదు, మాకు సంబందం లేదంటూ ఒకరిపైనొకరు చెప్పుకోవడం పరిపాటిగా మారిపోయింది. దీంతో ఇక ఎర్రమట్టిని తరలించే విషయంలో ఎవ్వరు కూడా అడ్డు చెప్పకపోవడంతో విచ్చలవిడిగా ఎర్రమట్టిని అక్రమంగా తరలించేస్తూ కాసులవర్షం కురిపించుకుంటున్నారు. ఈ తతంగం అంతా సాక్షాత్తు రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి ఇలాఖాలో జరుగుతున్నా కూడా ఎవ్వరు ఏమి అనకుండా మిన్నకుండిపోవడంపై అధికార పార్టీ నాయకుల హస్తం ఉందనే సందేహాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా ప్రకృతి సిద్దంగా ఏర్పడిన కొండలను అక్రమార్జనే ధ్యేయంగా, ఎవ్వరు ఏమి పట్టించుకోరనే ధీమాతో ఇలా విచ్చలవిడిగా, ఇష్టం వచ్చినట్లు కొండలను తవ్వేస్తున్నా, చూస్తూ మిన్నకుండిపోవడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా గండిపడుతుందనే చెప్పాలి.

# మండల విస్తరణ అధికారి గుండెపోటుతో హఠాన్మరణం


భౌతికకాయంపై పూలమాలవేసి నివాళులర్పిస్తున్న నాయకులు, అధికారులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన చాగలమర్రిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల విస్తరణ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సంగటి సామ్యూల్ సుందర సుదర్శన్‌రావు గుండెపోటుతో హఠాన్మరణం సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కుటుంబీకుల వివరాల మేరకు ఆదివారం రాత్రి చాతిలో నొప్పి ఉందని తెలపడంతో హుటాహుటిన నంద్యాలలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించామన్నారు అక్కడ చికిత్స చేస్తుండగా తీవ్రమైన చాతి నొప్పి రావడంతో హఠాన్మరణం చెందారని ఆయన సతీమణి లలితమ్మ కుమారుడు ప్రశాంత్ తెలిపారు. ఆయన మృతి పట్ల వైఎస్ఆర్సిపి రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి, జేసిఎస్ నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్, మండల అధ్యక్షుడు వీరభద్రుడు, ఎంపీడీవో మహమ్మద్ దౌలా, సీనియర్ సహాయకులు నరసింహ బాబు మండల కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, పలువురు ఎంపిటిసిలు వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది ఆయన స్వగ్రామమైన కడప జిల్లా కాశిరెడ్డి నాయన మండలం నరసాపురం గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంకుటుంబ సభ్యులకు ఓదార్చారు భూస్థాపన కోసం ప్రభుత్వ తక్షణ సహాయాన్ని ఎంపిడిఓ మహబూబ్ దౌల కుమారుడు ప్రశాంత్‌కు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంగటి సామ్యూల్ సుందర సుదర్శన్ రావు విధి నిర్వహణలో నీతి నిజాయితీగా వ్యవహరించి విధులను సమర్థవంతంగా నిర్వహించారన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు చేరి, మేజర్ గ్రామపంచాయతీలు పరిపాలన అధికారిగా, సుదీర్ఘకాలం పని చేసే మేజర్ గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి అన్నారు. ఇటీవలనే మండల విస్తరణ అధికారిగా పదోన్నతిపొంది,బదిలీ అయ్యారు. తిరిగి చాగలమరికే మండల విస్తరణ అధికారిగా బాధ్యతలు చేపట్టి మండల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారని వారన్నారు. విధుల పట్లనీతిగా ప్రవర్తించిన వ్యక్తి మన మధ్యలో లేకపోవడం బాధాకరంగా ఉందన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రభుత్వపరంగా అన్ని సహాయాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ సంతాపంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌జాబీర్ వైఎస్ఆర్సిపినాయకులు బబ్లు,వార్డు సభ్యులు బురాందిన్, చాగలమర్రి మేజర్ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ షేక్‌మహమ్మద్ సుహేల్, సర్పంచ్ తులసమ్మ , కాంట్రాక్టర్ హుస్సేన్ వలి, పంచాయతీ కార్యదర్శిలు దస్తగిరి, వెంకటేశ్వర్లు, స్వర్ణ కుమార్, స్వప్న, సబియా బేగం, రాజశేఖర్, సమత, గుర్రం రవికుమార్,రాజ్ కుమార్ మేజర్ గ్రామపంచాయతీ సిబ్బంది నాగమణి, ఓబులేసు, రూబెన్, దేవదాసు, స్వీపర్లు తదితరులు ఉన్నారు.


సుదర్శన్ రావు( ఫైల్ ఫోటో)

# మనస్సుంటే మార్గముంటుంది


వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**బనగానపల్లె మేజర్, న్యూస్ః** మనస్సుటటే మార్గముంటుందని అగ్నిమాపకశాఖ అధికారి నరసింహుడు అన్నారు. సోమవారంనాడు బనగానపల్లె పట్టణంలోని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో షాషావలి చిన్ననాటి స్నేహితులైన రంగనాయకులు బెంగులూరు నుంచి వచ్చి బనగానపల్లె పట్ట ణంలోని ప్రియదర్శినీ వృద్ధాశ్రమం నందు వృద్ధు లకు చలికాలాన్ని దృష్టిలో ఉంచుకొని దుప్పట్లు, వాటర్ బాటిల్ అరటిపండ్లు అందజేశారు. ఈ సందర్భంగా రంగనాయకులు మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడైన షాషావలి ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలను చేస్తుండటంతో వాటికి ఆకర్షితులై తాను కూడా సేవ చేయాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన అగ్నిమాపకశాఖ అధికారి నరిసంహులు మాట్లాడుతూ స్థానిక ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాలు ఎంతో హర్షించదగ్గ విషయమని అలాగే రంగనాయకులు ఎంతో దూరం నుంచి వచ్చి వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం గర్వకారమ ణమన్నారు. ఇలాంటి కార్యక్రమంలో తాను పాల్గొనడం సంతోషంగా ఉందని ఫ్రెండ్స్ బ్లడ్ గ్రూప్ ప్రతినిధి షాషావలికి సభ్యులకు మరియు రాని, బాలక్రిష్ణ రంగనాయకులు కృతజ్ఞతలు తెలిపా రు. ఈ కార్యక్రమంలో స్వతంత్ర టి.వి రిపోర్టర్ షాషావలి, ఎన్.టి.వి రిపోర్టర్ శ్రీకాంత్, బాలరా జు, వృద్ధాశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

**SANTHIRAM ENGINEERING COLLEGE (AUTONOMOUS)**
Approved by A.I.C.T.E - New Delhi:
Permanently Affiliated to JNTUA, Ananthapuramu
Accredited by NAAC "A" Grade, Accredited by NBA ( ECE & CSE )
An ISO 9001:2015 Certified Institution, 2(f) & 12(B) recognition by UGC Act,1956
**NH-40, NANDYAL- 518501, A.P. Ph.: 9866308475 / 9989129091**

**Admission Notification for M.Tech.**
**(APPGECET-2023) SPOT & Category B (Management)**

A few seats are vacant in **I-M.Tech (ECE – VLSI SYSTEM DESIGN)**
The eligible candidates are required to attend in person along with Original certificates and requisite Fee for
**Spot Admission on 07.11.2023 (Tuesday) at 9.30 AM.**
Applications are invited from the eligible candidates for admission into the I - M.Tech. Category – B Seats Under Management Quota for the Academic Year 2023-24. Application form other guide lines for Spot and Cat B admissions can be obtained from the office or download from the College website: **www.srecnandyal.edu.in.**
Filled in applications should reach to the office along with required documents on or before **10.11.2023** for Category- B admission.
All these admissions will be made as per the guidelines by the Convener, APPGECET-2023 & APSCHE and subject to ratification by the competent authority. - PRINCIPAL

**పబ్లిక్ నోటీస్**

మా క్లైంటు తెలిపిన ప్రకారం ఎం.ఎస్ పిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ కంపెనీ బెంగళూరు,కర్నూలు బ్రాంచ్ నందు ఇంటి పైన లోన్ తీసుకోవడానికి వెళ్లడం జరిగింది.అందు వలన తుంగాని రమణమ్మ w/o తుంగాని కృష్ణుడు. కల్లూరు మండలం బొల్లవరం గ్రామానికి చెందిన ఇంటి నెంబర్: 1-142-1, అసెస్‌మెంట్ నెంబర్ 156, సర్వే నెంబర్ 100-4, గల పెద్దల ఆస్తి 68.25 చదరపు గజములు రెండు అంతస్తుల బిల్డింగ్ కల్లూరు సబ్‌రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో 5383/2023 గల రిజిస్టర్ కాబడిన పూర్తి ఆస్తికి చెక్‌బంది.

ఇంటి చెక్కు బంది:
(ఉ) బీపీసీ ఈరన్న ఇల్లు
(ద) చాకలి ఈశ్వరయ్య ఇల్లు
(తూ) రోడ్డు
(ప) బస్తిపాడు గిడ్డమ్మ, వడ్డె అంజనేయులు గార్ల ఇల్లు
ఫ్యామిలీ మెంబర్స్.. భర్త తుంగాని కృష్ణుడు, భార్య తుంగాని రమణమ్మ
కుమారులు.. తుంగాని శివప్రసాద్,తుంగాని మోహన్, తుంగాని మల్లికార్జున
పై తెలుపబడిన ఆస్తికి వాళ్ల ఫ్యామిలీ మెంబర్స్ తప్పా..

ఎవరైనా హక్కుదారులు ఉన్నట్లు అయితే ఏడు రోజులలోపు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించగలరు.
డి. శ్రీనివాసులు,
న్యాయవాది. సెల్: 9849109654

# వ్యక్తి పై కత్తితో దాడి

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని చిన్నవంగలి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్‌రెడ్డి అనే యువకుడిపై అదే గ్రామానికి చెందిన మహబూబ్బాషా అలియాస్ ఇమ్రాన్ అనే యువకుడు కత్తితో దాడి చేసినట్లు ఆళ్లగడ్డ రూరల్ సీఐ హనుమంతనాయక్ సోమవారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం సాయంత్రం స్థానికంగా ఉండే క్రీడా మైదనంలో అక్కడికి వచ్చిన మహబూబ్బాషా పాఠశాల గేటును తెరవమని పిలిచాడు. పాఠశాల గేటు ఆలస్యంగా తెరవడంతో ఆ బాలుడిపై ఘర్షణ పడుతున్న మహబూబ్బాషాను చిన్న పిల్లాడితో ఎంటిపని అనడంతో ఇద్దరి మధ్య కొద్దిమేర ఘర్షణ చోటు చేసుకుంది. అక్కడి నుంచి ఇద్దరు తిరిగి ఇంటికి వెళ్లారు. సోమవారం ఉదయాన్నే మహబూబ్బాసా కత్తితో వెంకటేశ్వర్‌రెడ్డి ఇంటివద్దకు వెళ్లాడు. పశువులు పాకలో పని చేస్తున్న యువకుడిపై మహబూబ్బాషా ఒక్కసారిగా కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడు. వెంటనే స్థానికులు గాయపడ్డి వెంకటేశ్వర రెడ్డి ని చాగలమర్రి కేరళ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న సీఐ హనుమంతనాయక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కుటుంబీకులు ఇచ్చిన పిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేశామన్నారు.


కత్తిపోట్లకు గురైన వ్యక్తిని పరిశీలిస్తున్న రూరల్ సీఐ

**NANDYAL MUNICIPALITY**
EXPRESSION OF INTEREST FOR PREPARATION OF DETAILED ESTIMATES AND DESIGNS FOR THE WORK CONSTRUCTION OF BRIDGE ON CHAMAKALVA BETWEEN SREERAMA THEATER TO VISWANAGAR IN WARD NO.17.

**EOI Notice.No.02/EE/Engg/E1/2023 Dated: 06-11-2023**

The Commissioner, Nandyal Municipality, Nandyal invites Expression of Interest from reputed firms/organizations FOR PREPARATION OF DETAILED ESTIMATES AND DESIGNS FOR THE WORK CONSTRUCTION OF BRIDGE ON CHAMAKALVA BETWEEN SREERAMA THEATER TO VISWANAGAR IN WARD NO.17.

The Consultant may furnish Expression of Interest along with Financial offer in terms of percentage on the value of Work done for the work together with Proof of Registration of Firm, Service tax and Experience so as to reach the undersigned on or before 5:00 P.M on 15-11-2023. for details contact Commissioner, Municipal Office, Nandyal. Cell. 9849906655.

**Commissioner,**
**Nandyal Municipality.**

# బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ లో విద్యార్థిని ప్రతిభ

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** జిల్లా స్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ 2023 పోటీలలో గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న రమ్యశ్రీ తన ప్రతిభను చాటి మొదటి బహుమతి సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గైడ్ టీచర్ అమానుల్లా బేగ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 4వ తేదిన కర్నూలు నగరం నందు జిల్లా స్థాయి బాలల జాతీయ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించారని ఈ పోటీలకు గాను రమ్యశ్రీ పర్యావరణ వ్యవస్థలో కలిగే ఆకస్మిక ఉపద్రవాలైన వరదలు, భూకంపాలు, వైపరీత్యాల నుంచి రక్షించుకునే పద్ధతులు. సరక్షిత గృహాలను ఏలా నిర్మించుకోవాలి. ప్రతికూల పరిస్థితులలో జననష్టం ఏలా జరగకుండా ఆదుకోవాలి అనే ప్రాజెక్టును తయారు చేసి రమ్యశ్రీ ప్రదర్శించడంతో జాతీయ సైన్స్ కాంగ్రెస్లో ఉత్తమ ప్రాజెక్టుగా ఎంపికైంది. దీంతో షీల్డ్, ప్రశంశాపత్రం నిర్వాహకులు విద్యార్థికి అందజేశారు. దీంతో సోమవారం స్థానిక పాఠశాలలో విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



# ఓపిఎస్ పై జయప్రకాష్ నారాయణ మాటలను ఖండిస్తున్నాం:ఏపీటీఎఫ్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** పాత పెన్షన్ విధానం (ఓ పి ఎస్) ను పునరుద్ధరిస్తే దేశ ఆర్థిక పరిస్థితి దివాలా తీస్తుందంటూ మాజీ ఐఏఎస్ అధికారి మరియు లోక్ సత్తా నాయకులు జయప్రకాశ్ నారాయణ మాట్లాడిన మాటలను ఏపీటీఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి కె సాంబశివుడు పేర్కొన్నారు. సోమవారం ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ప్రభుత్వ ఉన్నతాధికారి అయి ఉండి ఉద్యోగుల బాధలు, ఇబ్బందులు తెలిసిన వ్యక్తిగా ఉద్యోగుల పక్షాన మాట్లాడాల్సింది పోయి ఉద్యోగులకు వ్యతిరేకంగా వారికి అన్యాయం చేసేలా మాట్లాడడం సరైన పద్ధతి కాదని వారన్నారు కార్పొరేట్ శక్తులకు 25 లక్షల కోట్లు రుణమాఫీ చేస్తే రాని ఆర్థిక సంక్షోభం సిపిఎస్ ఉద్యోగులకు ఓపిఎస్ అమలు చేస్తే ఎలా వస్తుందో జయప్రకాశ్ నారాయణ సమాధానం చెప్పాలని వారు ప్రశ్నించారు. 35 నుండి 40 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు చేసిన ఉద్యోగులు సామాజిక భద్రతతో కూడిన పాత పెన్షన్ విధానాన్ని కోరుకోవడం న్యాయబద్ధమైన కోరిక అని వారన్నారు. దేశ ఆర్థిక సంక్షోభం గురించి మాట్లాడే మీరు మాజీ ప్రభుత్వ ఉద్యోగిగా, మాజీ ఎమ్మెల్యేగా పొందుతున్న రెండు పెన్షన్లను రద్దు చేసుకోవాలని వారు జయప్రకాశ్ నారాయణ ను కోరారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రం నేటికీ ఓపిఎస్ ను అమలు చేస్తుందని ఆ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మీరు చెప్పినట్లుగా దివాలా తీయకుండా బేషుగ్గా ఉందని వారన్నారు. సిపిఎస్ ను రద్దు చేయమని ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఆందోళనలు చేస్తుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అంతకంటే ప్రమాదకరమైన గ్యారెంటీ పెన్షన్ స్కీం (జిపిఎస్)ను తీసుకుని వచ్చి ఉద్యోగులకు అన్యాయం చేస్తుంటే జయప్రకాశ్ నారాయణజిపిఎస్ గురించి మాట్లాడకుండా కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారి, రాజకీయ లబ్ధి కోసం ఆయన ఓపిఎస్ పునరుద్ధరణ పై విష ప్రచారం చేయడము మానుకొని తన హోదాకు తగినట్లుగా మాట్లాడాలని వారు ఆయనకు సూచించారు. ముఖ్యమంత్రి ప్రత్యక్ష నేతగా ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో ఉపాధ్యాయుల, ఉద్యోగుల పక్షాన నిలబడే పార్టీలకు మద్దతిస్తూ ఏపీటీఎఫ్ రాజకీయ నిర్ణయం తీసుకుంటుందని వారు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల. పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఎం. పవన్‌కుమార్, మానపాటి రవి, నగిరి వెంకటేశ్వర్లు, రోడ్డ జయరాం, గోపాల్ రావు, మద్దిలేటి, నరసింహులు, ఎం. ప్రతాపరెడ్డి, రాంప్రసాద్, జె .వై. కృష్ణమూర్తి, నాగ శేషులు, రమణ యాదవ్, కె. వెంకటరామిరెడ్డి, విజయ రమేష్, గోవర్ధన్, పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రైతు గర్జన ర్యాలీని విజయవంతం చేయండి



మాట్లాడుతున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మస్తాన్‌వలి

**కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్ :** రైతాంగం సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 7వతేదీన కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు గర్జన ర్యాలీని విజయవంతం చేయాలని కర్నూలు, నంద్యాల జిల్లాల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బాబురావు, లక్ష్మినరసింహయాదవ్ కోరారు. సోమవారం వారు విలేఖరులతో మాట్లాడారు. ఈ రైతు గర్జనకు సీడబ్ల్యుసీ సభ్యులు గిడుగు రుద్రరాజు, ఏఐసీసీ కార్యదర్శి ఎన్.రఘువీరా రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు మయప్పన్, కేంద్ర మాజీమంత్రి జే.డీ.శీలం, రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతామోహన్ హాజరవుతున్నట్లు తెలిపారు. నగరంలో ఉదయం 10గంటలకు రాజ్‌విహార్ సెంటర్ నుంచి అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ చేసి అక్కడ సభ నిర్వహించడం జరుగుతుందన్నారు. సభ అనంతరం కలెక్టరేట్ వరకు రైతు గర్జన ర్యాలీ జరుగుతుందన్నారు.

# ఇంఛార్జ్ పిఆర్ఏఈ సారూ..సమస్యలను పరిష్కరించండి

- రెగ్యులర్ పిఆర్ఏఈ లేకపోవడంతోఅటకెక్కిన సమస్యలు
- ఇంఛార్జ్ అధికారికి సమస్యలు విన్నవించినా చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్టే..!
- రెగ్యులర్ పంచాయతీ కార్యదర్శిని నియమించండి
- వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయతీ ప్రజలు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలో ప్రతిరోజు నెలకొంటున్న సమస్యలు పెరి గిపోతున్నాయి. వాటిని పరిష్కరించాల్సిన అధికారులు లేకపోవడంతో సమస్యలను ఎవ్వరు పరిష్కరిస్తారో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం చెత్తను సేకించాల్సిన తోపుడు బండ్లు గృహాల వద్దకు రాకపోవడంతో గృహాలలో చెత్త పేరుకుపోతుంది. ఒకవేళ ఇంచార్జ్ పంచాయతీ ఏఈకి ప్రజలు సమస్యలను విన్నవించినా అవి కేవలం చెవుటోడి చెవిలో శంఖం ఊదినట్లే అంటూ పంచాయితీ ప్రజలు ఆరోపిస్తున్నారు. వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలోని ప్రజలు ఎవ్వరైనా ఇంచార్జ్ పంచాయితీ ఏఈకి విన్నవించుకుంటే, సమస్యలను విని, తాను రెగ్యులర్ ఏఈని కాదని, ప్రజలకు నిర్లక్ష్ యపు సమాధానం చెప్పడం దారుణని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీకి రెగ్యులర్ పం చాయితీ కార్యదర్శి లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడంతోపాటు, సమస్యలు రోజురో జుకు పెరిగిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. ఉలిందకొండ గ్రామ పంచాయితీ కార్యదర్శి నాగేశ్వరరావును వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీకి ఇంచార్జ్ కార్యదర్శిగా జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నియమిం చారన్నారు. కాని వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీలో రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శి లేకపోవడంతో గ్రామంలో నెలకొన్న సమస్యలను ఇంచార్జ్ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళితే ఇక్కడ నేను ఇంచార్జ్‌ని మాత్రమే, నేను ఏమి చేయలేననే సమాధానం రావడంతో ప్రజలు నిరాశకు గురౌతున్నారు. కావున వెల్దుర్తి మేజర్ గ్రామ పంచాయితీకి రెగ్యులర్ పంచాయితీ కార్యదర్శిని నియమించి, పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులు ప్రజలు కోరుతున్నారు.

# మోడరన్ పెంటాథలాన్ క్రీడాకారుడు

**వెంకటేష్‌ను సత్కరించిన జిల్లా కలెక్టర్**



వెంకటేష్‌ను సత్కరిస్తున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** గోవాలో జరిగిన నేషనల్ గేమ్స్ నందు కర్నూలు జిల్లాకు చెందిన క్రీడాకారుడు వెంకటేష్ మోడరన్ పెంటాథలాన్ స్విమ్మింగ్ (ఫ్రీస్టయిల్), ఫెన్సింగ్(ఈపీ), లేజర్‌షూటింగ్, 1800లమీటర్ల రిలే మిక్స్డ్ విభాగంలో పాల్గొని 3వ స్థానం సాధించినట్లు జిల్లా సంఘం కార్యదర్శి మంచికంటి అవినాష్‌శెట్టి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ జి.సృజన తన ఛాంబర్‌లో క్రీడాకారుడు వెంకటేష్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా క్రీడాకారులు జాతీయస్థాయిలో మరిన్ని పతకాలు తీసుకరావాలన్నారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి జిల్లాకు కీర్తిప్రతిష్టలు తీసుకవచ్చిన వెంకటేష్‌కు జిల్లా క్రీడా తరపున ప్రత్యేక నజరానాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ సీఈవో రమణ, కోచ్ నటరాజ్‌రావు పాల్గొన్నారు.

# ఆదోని మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఆదినారాయణ

**ఆదోని రూరల్, మేజర్‌న్యూస్ :** ఆదోని మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలు చేపట్టాలని పెద్దహరివాణం గ్రామస్థులు ఆదినారాయణ, కర్నూలు పార్లమెంటరీ తెలుగు రైతు అధ్యక్షులు ఆదిశేషిరెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యులు నాగరాజు, బసవరాజ్‌లు డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ, ఆదోని మండలాన్ని మద్యస్థ కరువు మండలంగా ప్రకటించారని, అయితే మున్సిపల్ , పట్టణ ప్రాంతాలతోపాటు నీటి పారుదల వసతి కలిగిన గ్రామాలను తొలగించి, కేవలం తాగునీటి వరకు మాత్రమే సహాయక చర్యలు పొందేందుకు కలిగి ఉంటాయని, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జి.ఓలో స్పష్టంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో గ్రామాల్లో పర్యటించి పంటల పరిస్థితిని తెలుసుకోవాలన్నారు. ఆదోని మండలాన్ని తీవ్రమైన కరువు మండలంగా ప్రకటించమని ప్రభుత్వానికి నివేదిక పంపి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో తీవ్రమైన ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వారు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో అభివృద్ధి అందని ద్రాక్షే..

**డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మరం మన్నె సుబ్బారెడ్డి**



కార్యక్రమంలో పాల్గొన్న ధర్మారం మన్నె సుబ్బారెడ్డి, నాయకులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్ః** గడిచిన నాలుగున్నర సంవత్సరకాలంలో వైసిపి పాలనలో అభివృద్ధి ప్రజలకు అందని ద్రాక్షేనని, నేడు రాష్ట్రం అభివృద్ధిలో కంటే వైసిపి నాయకులు చేస్తున్న అవినీతి, అక్రమాలలో దేశంలోనే ముందంజలో ఉందని, ఇదే వైసిపి ప్రభుత్వం సాధించిన ఘనత అని డోన్ నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ ధర్మారం మన్నె సుబ్బారెడ్డి అన్నారు. మండల పరిధిలోని దొరపల్లె గ్రామంలో సోమవారం బాబుషురిటీ..భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని డోన్ మండల టిడిపి అధ్యక్షుడు సలీంద్ర శ్రీనివాసులుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మారం మన్నె సుబ్బారెడ్డి హజరైయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ మహనాడులో ప్రకటించిన టిడిపి మేనిఫెస్టోను కరపత్రాల రూపంలో ప్రజలకు అందజేశారు. అనంతరం గ్రామంలో నూతన టిడిపి కార్యాలయాన్ని ధర్మారం మన్నె సుబ్బారెడ్డి చేతుల మీదుగా గ్రామ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి వలసల రామకృష్ణ, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మురళీకృష్ణగౌడ్, దొరపల్లె గ్రామ టిడిపి నాయకులు బాలశేఖర్, బాలసుబ్బయ్య, కోదండరాముడు, శీనున, హోటల్ ఈడిగ రవి, హరి, కొండన్న, సుధాకర్‌గౌడ్, నాగరాజుగౌడ్, జయన్న, ఎంపిటిసి వెంకటేష్, బంకు శీను, కొత్త రాముడు, జయన్నగౌడ్, నాగరాజు, హోటల్ కృష్ణమూర్తి, ఎరుకల నాగరాజు, జగదీష్, టిడిపి నాయకులు దేవరబండ వెంకటనారాయణగౌడ్, మల్లెంపల్లె జయన్నయాదవ్, ఎస్‌పి.సుంకన్న, మిద్దపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ధర్మారం మన్నె గౌతమ్‌రెడ్డి, డిష్ రఫి, సీసంగుంతల బబ్లుయాదవ్, కన్నపకుంట గోవిందరెడ్డి, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబు వస్తేనే రాష్ట్రం అభివృద్ధి అవుతుంది

- బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు



ప్రజలకు టిడిపి మేనిఫెస్టో వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంఅధోగతిపాలయ్యిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుంది అని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు అన్నారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని అలసందగుత్తి, బసరకోడు గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ప్రతి ఇంటికీ వెళ్లి ఇంట్లో ఉన్నవారిని మాజీ ఎమ్మెల్యే ఎంతో ఆప్యాయంగా పలకరించారు. సూపర్ సిక్స్ టిడిపి మేనిఫెస్టో గురించి, మహిళలకు మహాశక్తి, యువతకు యువగళం పథకం, రైతన్నలకు అన్నదాత, ఇంటింటికీ రక్షిత మంచినీటి పథకం, బీసీలకు రక్షణ చట్టం తదితర పథకాలు వాటివల్ల లబ్ధి చేకూరే విధానం గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరు చెప్పి రాష్ట్రాన్ని తాకట్టుపెట్టి వైసిపి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని మండిపడ్డారు. 73 ఏళ్ల చంద్రబాబు నాయుదుని వైసీపీ ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేసి అన్యాయంగా 53 రోజులపాటు జైల్లో పెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. వైసిపి చేసిన మోసపూరిత వాగ్దానాలను ప్రజలు గమనించాలని, టిడిపి, జనసేన పార్టీలను ఆశీర్వదించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మీనాక్షినాయుడు ధీమా వ్యక్తం చేశారు. మరో పక్క మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఆదేశాల మేరకు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు బాబు ష్యూరిటీ - రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 7వ వార్డులో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి టిడిపి మేనిఫెస్టో గురించి, టిడిపి పథకాల గురించి ప్రజలకు వివరించారు. టిడిపి సీనియర్ నాయకులు రామస్వామి, రంగన్న, బుద్ధారెడ్డి, ఉరుకుంద రెడ్డి, వెంకటేష్, నారా, లక్ష్మన్న, సోము, రవి, జయరాజు, వెంకటేశ్వర రెడ్డి, సదుల్లా, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు ప్రభుత్వం చేస్తున్న ద్రోహంపై ఐక్య పోరాటం



బిసిల అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల తెలుగుదేశం పార్టీ బిసి విభాగం ఆధ్వర్యంలో పార్లమెంట్ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, పార్లమెంట్ బిసిల అధ్యక్షులు డా. మల్లిఖార్జున, బిసి జోన్ కో ఆర్డినేటర్లు నరసింహులు, చంద్రశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం, రజక, ఉప్పర, వాల్మీకి, కురువ అన్ని కుల సంఘాల నాయకులు, బీజేపీ నాయకులు, ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, తెలుగుదేశం నాయకులు, బిసి సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గోవిందు, తిరుపాల్, ఈశ్వర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిసిలకు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న ద్రోహంపై ఐక్యపోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల ముందు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బిసిలకు న్యాయం చేస్తానని చెప్పి అధికారం చేపట్టాక వాటిని విస్మరించి ఇప్పుడు సామాజిక యాత్ర పేరుతో బిసిలను మరోసారి మోసం చేయడానికి చూస్తున్నారని తెలిపారు. బిసిలు వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.

# కాతా కుటుంబంలో విషాదం - ప్రగాఢ సానుభూతి తెలిపిన టిడిపి నాయకులు

**- కాతా చంద్రారెడ్డి మృతి పట్ల సంతాపం తెలిపిన గౌరు, మాండ్ర**



పరామర్శిస్తున్న గౌరు వెంకటరెడ్డి

**మిడుతూరు, మేజర్‌న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రమైన కాతా కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. కర్నూలు జిల్లా మాజీ కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ సోదరుడు కాతా చంద్రారెడ్డి ఆదివారం బెంగుళూరులో తీవ్ర అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహాన్ని స్వగ్రామమైన మిడుతూరుకు తరలించి గ్రామంలో అంత్యక్రియలు అశ్రునయనాలతో నిర్వహించారు. కాతా చంద్రారెడ్డి మృతిపట్ల తెలుగుదేశం పార్టీ నియోజ కవర్గ ఇంచార్జి గౌరు వెంకటరె డ్డి మరియు తెదెపా సీనియర్‌నాయకుల మాండ్ర సింగారెడ్డి, యువనేత మాండ్ర సురేంద్రనాథ రెడ్డిలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మండల సీనియర్ నాయకుడు కాతా రామచంద్రారెడ్డిని మంరియు టీడీఈ మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డిని తెదేఆ నాయకులు మరియు కుటుంబ సభ్యులను ఓదార్చారు. కాతా కుటుంఒబం విషాదంలో నెలకొనడంతో పలువురు సంతాపం తెలిపి ప్రగాఢసానుభూతి తెలిపారు.

## యాంత్రీకరణతో అధిక దిగుబడులు-ఎంపి పోచా



పంటలపై పిచికారి డ్రోన్లను ఎగురేస్తున్న దృశ్యం

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** రైతులు యాంత్రీకరణతో అధిక దిగుబడులు సాధించ వచ్చని నంద్యాల పార్లమెంట్ సభ్యులు పోచా బ్రహ్మానందా రెడ్డి తెలిపారు.సోమవారం రాత్రి స్థానిక బుగ్గ రస్తాలో పొలాల వద్ద రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ యాంత్రీ కరణ పద్దతుల ద్వారా రైతులు వ్యవసాయం చేస్తే అతి తక్కువ ఖర్చుతో,ఎక్కువ లాభాలు పొందటంతో పాటు తక్కువ కాలం పడుతుందన్నా రు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం భారతి సీడ్స్ అధినేత పోచా జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగాన్ని పరిశీలించారు.డ్రోన్లు రైతు సేవ కోసం వినియోగించడం జరుగుతుందని ఫార్మా విస్టా ప్రతినిధులు సంవర్త్ అజయ్, ఆకాష్‌లు న్‌తో మొక్కజొన్న పంటకు పిచికారి చేసి తక్కువ సమయంలో పిచ్చికారి చేసే పద్ధతిని అవగాహన కల్పించారు. డ్రోణుతో విత్తనాలు పంట నూరుపిడి పద్ధతిని కూడా చేస్తామన్నారు. రైతులకు కూలీలు ఎక్కువ పట్టకుండా యాంత్రికరణ పద్ధతితోనే వ్యవసాయం చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కంపెని ప్రతినిధులు శ్రీకాంత్‌పాటిల్,సుబ్బారెడ్డి,రాజేష్ రెడ్డి,ఆర్గనైజర్లు శ్రీనివాసరెడ్డి, కేఓకేరెడ్డి,అజయ్,సమర్థ్,పవన్,ఇతీష్, హరిచంద్రారెడ్డి, హనుమంత రెడ్డి,ఉల్లి నాగేంద్ర ప్రసాద్,అమర్,షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బివి గెలుపుకై పని చేయ్యాలంటే కలిసిరండి

★ అసత్య ఆరోపణలు మానుకో మాధవుడా..!
★ పార్టీలో గుర్తింపు లేదనడం నీ విజ్ఞతకే వదిలేస్తాం
★ తమ్ముళ్ల మధ్య మాటల యుద్ధం



విలేఖర్ల సమావేవంలో మాట్లాడుతున్న తెదేపా నాయకులు

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్( నందవరం) :** 2024 ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే బివి జయనాగేశ్వరరెడ్డి గెలుపుకై కలిసి పనిచేయ్యడానికి రండి.. వెన్నుపోటు రాజకీయాలు చెయ్యకుండా మీ కుటుంబాన్ని ఆదరించిన బివి మోహన్‌రెడ్డి తనయుడి వెంట నడవండి..మీకు పార్టీలో సముచిత స్థానం అందించిన బివి పైనే అసత్య ఆరోపణలు చెయ్యడం మీ విజ్ఞతకే వదిలేస్తాం.. అంటూ నందవరం తెలుగుదే శం నాయకులు నాగరాజుగౌడు, కాశీంవలి, గురురాజదేశాయిలు కర్నూలు జిల్లా తెదేపా ఉపాధ్యక్షులు మాదవరావు దేశాయిపై మండిపడ్డారు. సోమవారం వారు విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తన కుటుం బాన్ని బివి కుటుంబం అక్కున చేర్చుకుని రాజకీయంగా ఎదుగుదలకు దోహదపడింది మర్చిపోకుడదని హితవు పలికారు. నందవరం మండలంలో తను ఒక్కడే పార్టీ నుండి ఏకచక్రాదిపత్యం చెలాయించాలనే ఆలోచన నుండి విముక్తులై రానున్న ఎన్నికల్లో బివి గెలుపుకు ముందుకు రావాలన్నారు.తెలుగుదేశం పార్టీ ఓ మహా సముద్రమని అలాంటి పార్టీలో ఎందోరో నాయకులు పుట్టుకొస్తారని వారిని అక్కున చేర్చుకోవడం బివి బాధ్యత అన్నారు.1983 సంవత్సరంలో తెదేపా ఆవిర్భావం నుండి పార్టీతో పాటు బివి కుటుంబంతో కలియతిరిగిన కుటుంబాలను కలుపుకొని పోతే మాదవరావు దేశాయికి కడుపుమంట ఎందుకంటూ దుయ్యబట్టారు.. అధిష్టానానికి అందరూ సమానులే ఇది అని తనూ గుర్తుంచుకోవాలని హితవు పలికారు. బివి తనకు పార్టీ జిల్లా ఉపాధ్యక్ష పదవి తోపాటు అధికారంలో ఉన్న సమయంలో ఎమ్మెల్యే గా బివి తనకు ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు పదవి అందిచారని , ప్రస్తుత ం నియోజకవర్గ క్లస్టర్‌ను కేటాయించారని గుర్తు చేశారు. పార్టీ అధికారంలో ఉంటే నందవరంలో సీనియర్‌పార్టీ నేతలునాగరాజుగౌడు కుటుంబంతో పాటు సొంతింటిలో కూడా తాను ఎవరిని ఎదగనివ్వలేదని ఆరోపించారు. ఏ ఎన్నికలు వచ్చినా తానే కష్టం చేసినట్లు ఊహించుకోకుండా బివి పై విమర్శలకు దిగకుండా అందరితో పాటు పార్టీలో కొనసాగాలన్నారు. రెండు రోజులుగా నందవరం తెలుగుతమ్ముళ్ల మధ్య మాటల యుద్ధం మొదలైంది.. ఎన్నికలు సమీపిస్తున్న వేళ పార్టీ క్యాడర్‌లో నిస్తేజం అలుముకుంటుందనే సాంకేతాలు బయట పడుతున్నాయి. ఇప్పటికే ఎమ్మి గనూరు నియోజకవర్గంలో కోట్ల కోటరీతో తెదేపాలో కుంపట్లు ఉన్న మాట వాస్తవమే..

## నిత్యం ప్రజల కోసం కష్టపడే నాయకుడు జగనన్నే

◆ యువనేత జయమనోజ్ రెడ్డి

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రజల కోసం, పేదల కోసం నిత్యంకష్టపడేనిజమైననాయకుడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్నే అని ఆదోని నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్, యువనేత జయమనోజ్ రెడ్డి అన్నారు.గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం పట్టణంలోని మట్కార్ గేరిలో ఆయన మున్సిపల్ చైర్ పర్సన్ శాంతతో కలిసి పర్యటించారు. వార్డులో గడప గడపకూ తిరుగుతూప్రజల నుంచి వార్డు సమస్యలను తెలుసుకొని, అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజా సంకల్ప పాదయాత్ర పూర్తయ్యి నేటితో ఆరు ఏళ్లు అయిన సందర్భంగా వైయస్ రాజశేఖర రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేకు కట్ చేసి కార్యకర్తలతో సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా జయమనోజ్ రెడ్డి మాట్లాడుతూ గతంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దాదాపు 98 శాతం నెరవేర్చారన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. అమ్మ ఒడి, ఆసరా, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, జగనన్న ఆరోగ్య సురక్ష తదితర అనేక సంక్షేమ పథకాలను వాలంటీర్ల ద్వారా అన్ని వర్గాల పేద ప్రజలకు నేరుగా దక్కుతున్నా



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న యువనేత జయమనోజ్ రెడ్డి

యని పేర్కొన్నారు. అయితే తెలుగుదేశం పార్టీ పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన పార్టీ అని, ఆ పార్టీని ప్రజలు ఎవ్వరూ నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రతిపక్షాలన్నీ కలిసి ఏకమై వచ్చినాసరే రానున్న 2024 ఎన్నికలలో మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, అదేవిధంగా ఆదోని ఎమ్మెల్యేగా సాయిప్రసాద్ రెడ్డి గెలుపు తథ్యమని యువనేత జయమనోజ్ రెడ్డి స్పష్టం చేశారు. వైయస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షులు బి. దేవా, సింహం నాగేంద్ర, కౌన్సిలర్లు రహీం, దుర్గప్ప, రామకృష్ణ బాలాజీ, రాజేశ్వర రెడ్డి, చిన్న, గడిగె రామదాసు, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు, సన్నీ, శ్రీనివాస రెడ్డి, అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పాలనతోనే రాష్ట్రాభివృద్ధి



కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి నారా చంద్రబాబునాయుడితోనే సాధ్యపడుతుందని, ప్రస్తుతం వైసిపి పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోక, ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని టిడిపి సీనియర్ నాయకులు ధర్మారం మన్నె పెద్దనాగిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 11వ వార్డు నందు బాబు ష్యూరిటీ..భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుతం వైసిపి ప్రభుత్వంలో జరగని అభివృద్ధిని ప్రజలకు వివరించారు.టిడిపి పట్టణ అధ్యక్షుడు భూశెట్టి చిన్నసుంక య్య, గొల్ల రామ్మోహన్‌యాదవ్, మెట్టుపల్లి సుదర్శన్, నడిగడ్డ నాగేంద్ర, చల్లా వీరాంజినేయులు, గండికోట పెద్ద రామాంజినేయులు, సీబిల్లి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థినీలు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



విద్యార్థినీని అభినందిస్తున్న జిసిడిఓ సునీత

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** నేటి సమాజంలో జరిగే మార్పులకు, ఎదురయ్యే సవాళ్ళకు సమాధానం చెప్పడానికి బాలికలు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిబాలురకు పోటీగా బాలికలు ఉన్నత లక్ష్యంతో, నేటి సమాజానికి అనుగుణంగా విద్యను అభ్యసించాలని, సమాజంలో జరిగే వాటిపై కూడా కాస్త దృష్టి ఉంచాలని గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్(జిసిడిఓ) అధికారిణీ సునీత అన్నారు. సోమవారం పట్టణంలోని కెజిబివి పాఠశాలను ఆమె పరిశీలించి, విద్యార్థినీలతో కలిసి అల్పాహారం తిన్నారు. అనంతరం విద్యార్థినీలకు ఏర్పాటు చేసే స్టడీ అవర్స్‌ను ఆమె పరిశీలించారు. అనంతరం రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థినీ ఎలీనా ప్రియదర్శినినీ ఆమె అభినందించారు. ఆమె వెంట ప్రిన్సిపాల్ షాకీరాబేగం, బయాలజీ టీచర్ ఉషారాణిలు ఉన్నారు.

## సవారప్పగారి ఈరన్న నవ రచయితలకు స్ఫూర్తి

గ్రంథాలయ అధికారిణీ కవితాభాయి



పుస్తకాలను చూపుతున్న అధికారిణీ కవితాభాయి

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** ప్రముఖ రచయిత సవారప్పగారి ఈరన్న నేటితరం రచయితలకు స్ఫూర్తిదాయకమని, ఆయన రచించిన తెలుగు సాహిత్య పుస్తకాలను గ్రంధాలయానికి ఉచితంగా అందజేయడం ఎంతో సంతోషకరమని వెల్దుర్తి గ్రంధాలయ అధికారిణీ కవితాభాయి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ రచయిత సవారప్పగారి ఈరన్న అందించిన సాహిత్య పుస్తకాలు బాలబాలికలు సమాజంలో ఎలా మెలగాలో తెలసుకోవడానికి ఎంతో ఉపయోగకమన్నారు. తాను రచించిన పుస్తకాలను సొంత ఖర్చులతో పుస్తకాల రూపంలో ముద్రించి, ఉచితంగా గ్రంధాలయాలకు అందజేయడం ఎంతోమంది రచయితలకు మార్గదర్శకులన్నారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి :** జగనన్నకు చెబుదాం- స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి జేసీ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్పందన అర్జీలు రీఓపెన్ కాకుండా అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడంతోపాటు స్పష్టంగా ఎండార్స్‌మెంట అందజేయాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలని జేసీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో మధుసూధన్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదులు పునరావృత్తం కాకూడదు



ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** స్పందనలో బాధితులు అందించే ఫిర్యాదులు పునరావృత్తం కాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమంలో బాధితుల నుంచి ఎస్పీ నేరుగా ఫిర్యాదులను అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 103 ఫిర్యాదులు అందగా, పరిష్కారమయ్యే సమస్యలను సంబధిత అధికారులకు పరిష్కరించాలని ఫోన్ ద్వారా ఎస్పీ ఆదేశించారు. స్పందన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా బాధితులకు చట్ట పరిధిలో న్యాయం చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ వెంకట రాముడు, ఎస్‌బి డిఎస్పీ సంతోష్, తాలూకా సీఐ దస్తగిరి బాబు, ఎస్‌బి సీఐ సూర్య మౌళి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి భవన్‌ను మంజూరు చేయండి



మాట్లాడుతున్న బోయ ఈశ్వర్‌నాయుడు

**డోన్, మేజర్‌న్యూస్ః** డోన్ నియోజకవర్గ కేంద్రంలో వాల్మీకి భవన్ మంజూరు చేసేందుకు ఆర్థికశాఖమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి కృషి చేయాలని వాల్మీకి యువసేన రాష్ట్ర అధ్యక్షుడు బోయ ఈశ్వర్‌నాయుడు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మంత్రి బుగ్గన నియోజకవర్గంలో అత్యధిక జనాభా గల వాల్మీకులు వివాహాది శుభకార్యాలు చేసుకునేందుకు వాల్మీకి భవన్ మంజూరు చేయాలని కోరారు. దొరపల్లి గ్రామ పరిధిలోని జగనన్న లేఔట్ సర్వే నెంబర్ 460లో గల లక్ష్మినరసింహస్వామి దేవస్థానం దగ్గర గల భూమిలో వాల్మీకి భవన్ మంజూరు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు మునిమడుగు భాస్కర్‌నాయుడు, కొచ్చెర్వు బాలపెద్దయ్యానాయుడు, పిక్కిలి రామాంజినేయులునాయుడు, బలరాముడు, బోయ వీరేష్‌లు పాల్గొన్నారు.

# బహిర్గతమైన 'రియల్' మోసం

కల్లూరు, మేజర్‌న్యూస్ : రియల్ ఎస్టేట్ వ్యాపారంలో నయా మోసం ఆలస్యంగా వెలుగు చూస్తోంది. కల్లూరు ఎస్టేట్ కు చెందిన మాదం వెంకటేశ్వర్లు తనకు హక్కు కలిగిన కర్నూలు మండలం మునగాల పాడు గ్రామ రెవెన్యూ పరిధిలోని 222ఏ సర్వే నంబరులోని భూమిని కల్లూరు మండలం పర్ల గ్రామానికి చెందిన కె పి అమీను, కె సుగుణమ్మ, బి వెంకటేశ్వర్లు, ఆర్ మహేశ్వరరెడ్డిలకు విక్రయించారు. 2011వ సంవత్సరం మార్చి 21వ తేదిన 3.94ఎకరాలకు భూమి విక్రయ ఖరారు మేరకు మొత్తం రూ 62 లక్షలకు కల్లూరు ఎస్టేట్ కు చెందిన మాధం వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తన అంగీకారంతో డబ్బులు చెల్లించారు. వ్రాత పూర్వకంగా అగ్రిమెంట్ చేసుకున్నా రు. అయితే ఒక్కసారిగా భూమి ధరలు పెరగడంతో బాధితులకు పొలం అమ్మకం జరుపకుండా ఇబ్బంది లకు గురిచేస్తున్నాడని బాధితులు సోమవారం



కల్లూరు ఎస్టేట్లో వెంకటేశ్వర్లు ఇంటి ముందర మహిళ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆందోళన చేస్తున్న భూమి బాధితులు

- భూమి అమ్ముతానంటూ రూ 62 లక్షలు స్వాహా
- బాధితులు డబ్బులడిగితే స్పందించని అమ్మకందారుడు
- న్యాయం కోరుతూ రియల్ మోసగాడి ఇంటి వద్ద బాధితుల నిరసన

ఎస్టేట్ లోని మాదమ్ వెంకటేశ్వర్లు స్వగృహం వద్ద నిరసన చేపట్టారు. బాధితులకు బిసి, ఎస్ సి, ఎస్ టి, మైనారిటీ మహిళా ఐక్య వేదిక తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ మేరకు మహిళా ఐక్య వేదిక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మీడియాతో మాట్లాడారు. గత 11ఏళ్లుగా బాధితులను ఇబ్బందులకు గురిచేయడం దుర్మార్గం అన్నారు. బాధితులతో డబ్బులు తీసుకున్న వెంకటేశ్వర్లు తన అల్లుడు పోలీస్ శాఖలో ఒక డిఎస్పీ యుగంధర్ బాబు తన అధికారం దుర్వినియోగం చేస్తూ బాధితులకు న్యాయం జరగకుండా అడ్డుకుంటున్నట్లు ఆరోపించారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులను రాజకీయ నాయకులను ఆశ్రయించినా బాధితులకు న్యాయం చేయకపోవడం హేయమైన చర్య అన్నారు. జిల్లా ఎస్పీకి బాధితులు స్పందనలో ఫిర్యాదు చేశారు. స్పందన ఫిర్యాదు మేరకు నాలుగవ పట్టణ పోలీస్ స్టేషన్కు చేరింది అని అక్కడ కూడా డిఎస్పి యుగంధర్ బాబు ఒత్తిడితో బాధితులకు న్యాయం జరగలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో మహిళా ఐక్యవేదిక ఆధ్వర్యంలో న్యాయం జరిగేంతవరకు బాధితులతో కలిసి పోరాటం సాగిస్తామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో బాధితులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ ఐక్యవేదిక నాయకురాలు మహిళలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

తుగ్గలి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలోని జడ్పీ పాఠశాలలో చదువుతున్న పలువురు విద్యార్థులకు సోమవారం హెచ్ఎం గిడ్డమ్మ ప్రభుత్వం సరఫరా చేసిన కంటి అద్దాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తుందని, అందువల్ల చక్కగా చదివి



కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకవచ్చి ఉన్నత స్థాయిని అధిరోహించాలన్నారు. ఆప్తలిక్ అసిస్టెంట్ హనుమంత్‌రెడ్డి మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో విద్యార్థులకు వైద్యపరీక్షలు చేయడం జరిగిందని, అందులో భాగంగా పలువురు విద్యార్థులకు ప్రభుత్వం కంటి అద్దాలు పంపిణీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌వో బండయ్య, హెల్త్ అసిస్టెంట్ అంజలి పాల్గొన్నారు.

## 9న బహిరంగ వేలం

ఓర్వకల్లు, మేజర్‌న్యూస్: మండలంలోని శ్రీ బుగ్గ రామేశ్వరస్వామి దేవస్థానంలో వివిధ రకాల దుకాణాలు నిర్వహించుకోవడానికి ఈ నెల 9వతేదీ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డిఆర్‌కెవి.ప్రసాద్ తెలిపారు. టెంకాయలు, పార్కింగ్‌ఫీజు, తాత్కలిక కళ్యాణ మండపం, టెంకాయ చిప్పలు సేకరించడానికి, దేవస్థానం ప్రాంగణంలో చెప్పుల స్టాండ్, మూడు దుకణాలు, ఐస్‌క్రీమ్ అమ్ముకోవడానికి, సప్లయ్ సామాన్లు పెట్టుకోవడానికి ఈ బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆసక్తి ఉన్నవారు దరవత్తు చెల్లించి వేలం పాటల్లో పాల్గొనాలని ఆయన కోరారు.

## పార్టీలకతీతంగా బాధితులకు సీఎం సహాయ నిధి

### – ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కుల పంపిణీ



బాధితులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

పత్తికొండటౌన్, మేజర్‌న్యూస్ : అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా సీఎం సహాయ నిధి మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పేర్కొన్నారు. సోమవారం పత్తికొండ, తుగ్గలి, మద్దికెర, కృష్ణగిరి, వెల్దుర్తి మండలాల్లో సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే చేతులమీదుగా బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆరోగ్యశ్రీ కింద లేనట్టువంటి అన్నిటికి చికిత్సలు కూడ సీఎం ఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న అర్హులందరికి 19మందికి రూ.21లక్షల 39వేల చెక్కులను మంజూరు చేశామన్నారు. పార్టీలకు సంబంధం లేదని, నియోజకవర్గంలో ప్రజలందరూ ఒక్కటేనన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బాబు పాలన కోసం ఎదురు చూస్తున్నారు

మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలనకోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం బుధూరు, వగరూరు, వి.తిమ్మాపురం గ్రామాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికెళ్లి టీడీపీ అధికారంలో వస్తే వారు అందించే సంక్షేమ పథకాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పన్నాగ వెంకటేశప్ప, కుతూరు మల్లికార్జునరెడ్డి, ఏల్లారెడ్డి, చావిడి వెంకటేష్, వగరూరు అబ్బుల్, పవన్ కుమార్‌రెడ్డి, గోపాల్, లింగప్ప, హనుమంతు, సూగూరు భాస్కర్‌రెడ్డి, తిమ్మాపురం కేశన్న, నరసింహులు, చిదానంద, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి

## మళ్లీ వైసీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలి

కర్నూలు క్రైమ్, మేజర్‌న్యూస్: వచ్చే ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఆదరించాలని నగర మేయర్ బి.వై.రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి, కర్నూలు జిల్లా జేసీఎస్ కో-ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని వైసీపీ కార్యాలయంలో జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రజా సంకల్ప యాత్ర చేపట్టి ప్రజా సమస్యలు తెలుసుకొని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు. ఈ సమావేశంలో వైసీపీ నాయకులు సుభాష్‌చంద్రబోస్, మద్దయ్య, తిరుమలేశ్వర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వైసీపీ నాయకులు బేగ్, జయలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ నాయకులు

### ఉపాధి బిల్లులు సకాలంలో చెల్లించేలా

## చర్యలు తీసుకోవాలి

జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ : మండలంలోని మండ్లెం గ్రామంలో ఉపాధి పథకం క్రింద సాగుచేసిన డ్రాగన్ ఫ్రూట్స్ పంటను రైతు రాజేష్‌తో కలిసి అప్జర్వ్ పర్సన్ సురేంద్రకుమార్, ఏపీఓ గౌరిబాయిలు పరిశీలించారు. రైతును అడిగి పంటసాగు ఎలా వుందని అడిగి తెలుసుకున్నారు. అలాగే రైతుల సమస్యలు విని ఉపాధి బిల్లులు సకాలంలో రైతులకు చెల్లించాలని ఆయన టెక్నికల్ అసిస్టెంట్ సబితా రాణికి సూచించారు. అనంతరం ఉపాధి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని ఉపాధి సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఉపాధి సిబ్బంది సకాలంలో క్షేత్ర పరిశీలన చేసి కొలతల ప్రకారం పని చేయించాలని సిబ్బందికి ఆదేశించారు. ఏమైనా సమస్యలు క్షేత్ర స్థాయిలో ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈసీ నజీర్ అహమ్మద్, ఎంటీసీ వీరన్న, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ సిబ్బంది, ఫీల్డు అసిస్టెంట్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీరశేఖర్

## నిరవధిక దీక్షను జయప్రదం చేయండి

దేవనకొండ, మేజర్‌న్యూస్ : హంద్రీ నివా ద్వారా మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగు నీరు ఇవ్వాలని 8,9 వతేదీలలో 30 గంటల పాటు మండల కేంద్రంలో చేయనున్న నిరవధిక దీక్షను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ పిలుపునిచ్చారు.సోమవారం స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యం కరువు కాటకాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలంటే ముందుగా మండలంలోని చెఱువులకు నీరు నింపి గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి పి.కోటకొండ వరకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలన్నారు.అధికారం కోసం అనేక హామీలను ప్రకటన చేసిన వారు నేడు రైతుల వైపు కన్నెత్తి చూడటంలేదని మండి పడ్డారు.కాబట్టి రైతుల పక్షాన నిలబడుతూ రైతుల సమస్యలను పరిష్కరించేలా నిరవధిక దీక్షను చేపడుతున్నామని కావున పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు ఈ నిరవధిక దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష,ఈరప్ప,డివైఎఫ్ఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత మహిళను వేధిస్తున్న ఏఓపై చర్యలు తీసుకోవాలి

మంత్రాలయం రూరల్, మేజర్‌న్యూస్ : మండలంలోని ఓ గ్రామంలో ఎంపిఈఓగా దళిత మహిళ విధులు నిర్వహిస్తోంది. మంత్రాలయం మండల వ్యవసాయ అధికారి జీర గణేష్ వేధిస్తున్నాడని, అతన్ని వెంటనే సస్పెండ్ చేయాలని జై భీమ్ ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సిక్కిం జానయ్య డిమాండ్ చేశారు. సోమవారం మంత్రాలయం మండల కేంద్రంలో అక్రమాలకు పాల్పడుతున్న ఏఓపై చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ విగ్రహం నుండి రాఘవేంద్ర సర్కిల్, తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ చంద్రశేఖర్ కు ఎమ్మిగనూరు ఏడి మహ్మద్ ఖాద్రీలకు వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మాలపల్లెలోని వైభవ్ ట్రేడర్స్ యజమాన్యం స్వామితో కలిసి బయో పురుగుల ముందులను నకిలీ విత్తనాలను కర్నాటక, ఆంధ్రకు సరఫరా చేస్తూ, అక్రమ వ్యాపారంతో రూ.లక్షలు దండుకుంటున్నారని ఆరోపించారు. పురుగు మందు కంపెనీ డీలర్లతో డబ్బుల వివరాలు, లావాదేవీలు మాట్లాడుకుంటూ, కంపెనీలో పనిచేసే ఉద్యోగస్తులను భయభ్రాంతులకు చేసి వారి ద్వారా అధిక మొత్తం డబ్బులు వసూలు చేస్తూ, పబ్బం గడుపుతున్నారన్నారు. మంత్రాలయం మండలంలో ఒక డీలర్ షాపు



ఏడికి వినతిపత్రం సమర్పిస్తున్న ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు

తనిఖీ చేస్తూ, సంవత్సరం నుండి అతన్ని అనేక సార్లు భయభ్రాంతులకు గురి చేసి డబ్బులు ఇవ్వకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేస్తానని చెప్పి రూ.లక్షా 50వేలు వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. నీవు ఎవరికైనా చెబుతానంటే నీ షాపు లైసెన్స్ రద్దు చేస్తూ, కేసులు పెడతామని బెదిరిస్తున్నాడని తెలిపారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి ఏఓపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైభీమ్ ఎమ్మార్పిఎస్ నాయకులు హనుమన్న, రత్నం, యోహాన్, అనీల్, మారెన్న, నాగేంద్ర, డేవిడ్, ఈరన్న, పరుశరాం, భూపతి, సుధాకర్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# నాటి అడుగులే నేటి సంక్షేమ ఫలాలు

## వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు బి.వై. రామయ్య
## జిల్లా పార్టీ కార్యాలయంలో సంబరాలు



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజా సంకల్ప యాత్రలో జగనన్న వేసిన అడుగులే నేటి సంక్షేమ ఫలాలని వైయస్ఆర్ సిపి జిల్లా అధ్యక్షుడు, నగర మేయర్ బి.వై. రామయ్య అన్నారు. సోమవారం ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభమై ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో సంబరాలు జరుపుకున్నారు. ముందుగా నాయకులతో, కార్యకర్తలతో కలిసి బి.వై. రామయ్య, మాజీ ఎస్వీ మోహన్ రెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైయస్ జగన్ పాదయాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నాడు ప్రతి వర్గాన్ని పలకరించిన జగన్ నేడు వారి అభ్యున్నతికి కృషి చేశారని కొనియాడారు. జిల్లాలో 14 రోజుల పాటు 260 కిలోమీటర్ల పాదయాత్ర జిల్లాలో కొనసాగిందని పేర్కొన్నారు. 2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా తొలిసారి జిల్లాకు వచ్చిన చంద్రబాబు ఒక్క హామీ నెరవేర్చలేదని దుయ్యబట్టారు. వైయస్ జగన్ పాదయాత్రలో జిల్లాకు ఇచ్చిన కీలకమైన హామీలన్నీ నెరవేర్చరని తెలిపారు. ఆరేళ్ల నాటి ప్రజా సంకల్పయాత్రలో భాగంగా ప్రజల ముందుకు వచ్చి వారి కష్టాలను నేరుగా చూసి సంక్షేమ పథకాలను రూపొందించి పారదర్శకంగా అమలుచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. విద్య, వైద్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తూ పేదలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, నాయకులు సి. హెచ్. మద్దయ్య, తెర్నేకల్ సురేందర్ రెడ్డి, ఎస్.కే. యూనూస్, ధనుంజయ ఆచారి, సత్యం, బత్తుల లక్ష్మీకాంతయ్య, చంద్రిక, శ్రీను, తిరుమలేశ్వర రెడ్డి, షరీఫ్, గౌతం, రమణ, కరీం తదితరులు పాల్గొన్నారు.

# పాదయాత్రతో.. ప్రజల కష్టాలను తీర్చే పథకాలు

★ పాలనంతా పేదల అభ్యున్నతే జగనన్న ధ్యాస

**ఎమ్మిగనూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** 2014 నుండి 2019 వరకు ప్రతి పక్షంలో ఉన్న మన ముఖ్యమంత్రి ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు చేపట్టిన నాటి పాదయాత్రతోనే నేడు నాలుగున్నారేళ్లుగా ప్రజా సంక్షేమపాలన అందిస్తున్నారని ఎమ్మిగనూరు వైకాపా సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రకు ఆరేళ్లు నిండిన సందర్భంగా సోమవారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి గజమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఆక్కడ పారీకట శ్రేణుల మధ్య కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు రాజన్న రాజ్యం అందించాలని సంకల్పించి ప్రజా సంకల్ప యాత్ర చేపట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక పాదయాత్రలో తెలుసుకున్న ప్రజల కష్టాలకు



కేక్ కట్ చేస్తున్న ఎర్రకోట జగన్మోహన్‌రెడ్డి

నవ రత్నాలు అనే సంక్షేమ పథకాలు ప్రకటించి ఇచ్చిన మాట తప్పకుండా పేదల ఆర్థికాభివృద్ధికి బాటలు వేశారన్నారు. సచివాలయ వ్యవస్థతో లంచాలకు తావివ్వని వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. నాడు– నేడు పథకాలతో విద్య, వైద్యం ప్రజలకు దగ్గరకు తీసుకొచ్చారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ఇంటిదగ్గరే వైద్యం అందించే వెసులుబాటు కలిగించారని గుర్తు చేశారు. ప్రజలకు ఇంత చేసిన జగనన్న 2024లో మరో మారు ముఖ్యమంత్రిగా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు, బ్రెడ్లు, పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్, రియాజ్, బుట్టారంగయ్య, కొమ్ము రాజశేఖర్, డిష్ కేశవరెడ్డి, సోగనూరు బీమిరెడ్డి, ఇస్సాక్, శివప్రసాద్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# డప్పు గుర్తింపు కార్డులను పాత పద్ధతిలోనే ఇవ్వాలి

**డప్పు కళాకారుల సమస్యలను పరిష్కరించాలి**
**పలు గ్రామ సచివాలయాల్లో వినతుల అందజేత**
**డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు చక్రపాణి**



గ్రామ సచివాలయ అధికారికి వినతి పత్రం అందజేస్తున్న డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు చక్రపాణి తదితరులు

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** డప్పు కళాకారులకు ఇస్తున్న ప్రభుత్వ గుర్తింపు కార్డులకు సంబంధించిన పంపిణీని పాత పద్ధతిలోనే జిల్లా కేంద్రాల నుండే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మండల కార్యదర్శి మదన్ గోపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని తడకనపల్లె పెద్దపాడు గోకులపాడు పెద్దటేకూరు చిన్నటేకూరు పర్ల గ్రామాలలో డప్పు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల వద్ద ధర్నా చేసి అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు ఎన్ చక్రపాణి మండల కార్యదర్శి మదన్ గోపాల్ మాట్లాడుతూ సమస్త కళలకు గుర్తింపు ఇచ్చినటువంటి పాలకులు దళితుల వృత్తిగా ఉన్న డప్పుకు మాత్రం గుర్తింపును ఇవ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘంగా నిర్వహించిన పోరాట ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలో డప్పుకు 2013లో గుర్తింపును ఇచ్చారన్నారు. రాష్ట్రం విడిపోయాక విజయవాడ నుండి ఇస్తూ వస్తున్న ప్రభుత్వ గుర్తింపు కార్డులు, మరో పోరాటం ద్వారా జిల్లా కేంద్రాల నుండే ఇచ్చే విధంగా సాధించుకున్నామన్నారు. ఈ మధ్యకాలంలోనే రాష్ట్ర సీసీఎల్ఏ ఇచ్చిన ప్రకటన ద్వారా గుర్తింపు కార్డుల పంపిణీ కోసం కేటాయించాల్సిన నిధులను టూరిజం శాఖకు కేటాయిస్తూ, విజయవాడ నుండి గుర్తింపు కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. దీని ద్వారా నిరక్షరాస్యులైన దళిత డప్పు కళాకారులు గందరగోళానికి గురై అనేక అవస్థలు పడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికే వందమంది డప్పు కళాకారులు తుంగభద్ర పుష్కరాల సందర్భంగా పుష్కర ఘాట్ వద్ద ఇచ్చిన ప్రదర్శనకు ఇవ్వాల్సిన రెమ్యునరేషన్ ను ఇప్పటికీ డప్పు కళాకారులకు టూరిజం శాఖ ఇవ్వలేదని చెప్పారు. నిధులను గతంలో లాగా భాషా సాంస్కృతిక శాఖకు కేటాయించి, జిల్లా కేంద్రాల నుండే గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ వయసును 45 సంవత్సరాలకు తగ్గించి, ప్రభుత్వ గుర్తింపు కార్డు ఆధారంగానే పెన్షన్ కు నమోదు చేసుకోవాలన్నారు. పెన్షన్ 5000 కు పెంచాలని డిమాండ్ చేశారు. రెండు రోజులపాటు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సచివాలయాల ముందు ఆందోళనలు నిర్వహిస్తామని, అప్పటికి స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు కార్యక్రమంలో డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# పెద్దపాడు లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

## సచివాలయం సెక్రటరీకి వినతిపత్రం అందజేసిన సిపిఎం నాయకులు



పెద్దపాడులో సచివాలయం సెక్రటరీకి వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు మధు చిలకమ్మ గోపి తదితరులు

**కల్లూరు, మేజర్‌న్యూస్:** కల్లూరు మండలం పెద్దపాడు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో సచివాలయం కార్యదర్శి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి కె మధు మాట్లాడుతూ కర్నూల్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక స్వగ్రామంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు, నాయకులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. మున్సిపాలిటీ నీళ్లు రాత్రి 11 గంటలకు, ఒంటి గంటకు సరఫరా చేస్తున్నారని ప్రజలు నీళ్లు పట్టుకోవడానికి ఇబ్బందిగా ఉన్నది అన్నారు. ట్యాంకర్లు మధ్యాహ్నం పూట వస్తున్నాయని ప్రజలంతా పనులకు వెళ్లిన తర్వాత ట్యాంకర్లు రావడం వలన నీళ్లు పట్టుకోవడం లేదన్నారు. బోర్ నీళ్లు మున్సిపాలిటీ నీళ్లు కలిసి రావడం వలన నీళ్లు కలుషితమై రోగాలు వస్తున్నాయన్నారు. త్రాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ కలపి క్లోరినేషన్ చేయాలని డిమాండ్ చేశారు. వాటర్ ట్యాంకులను షెడ్యూల్ ప్రకారం ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని కోరారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కాకపోతే మున్సిపల్ కార్యాలయం ముందు ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శి చిలకమ్మ, గోపి, మహేష్, యేసు రాజు తదితరులు పాల్గొన్నారు.

# మన భవిష్యత్తుకు బాబు గ్యారెంటీ



**హాలహర్వి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రజలకు మాజీ ముఖ్యమంత్రి తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు గ్యారంటీ కల్పిస్తారని ఆలూరు తెదేపా ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ అన్నారు. సోమవారం హాలహర్వి మండలంలోని బల్లూరు, సిద్ధాపురం, అమృతాపురం,గూళ్యం గ్రామంలో వారు భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి 53 రోజులు జైల్లో ఉంచారని దేశమంతా బాబు తప్పు చేయలేదని చెబుతున్నా సిఐడి అధికారులు ప్రభుత్వం ఒత్తిడితో కేసులు మీద కేసులు బనాయించారని అన్నారు.ప్రజలు గమనిస్తున్నారని వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ నాయుడు,వీరేశప్ప,కడమనే వీరేష్, నాగరాజు, గాదిలింగప్ప, రామాంజనేయులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్థిక సహాయ నిధి చెక్కులు పంపిణీ



ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండలంలోని పలువురుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 11లక్షలు. రూ. 81వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం ఎమ్మెల్యే శ్రీదేవమ్మ పంపిణీ చేశారు. పందికోన గ్రామానికి చెందిన నాగమణికి రూ. 2లక్షలు, మారెళ్ళ గ్రామానికి చెందిన రామదాసుకు రూ. 1. 7లక్షలు, కప్పల దాసన్నకు రూ. 2. లక్షలు, ఎర్రగుడి గ్రామానికి చెందిన రాంగోపాల్‌రెడ్డికి రూ. 55వేలు, అమీనాబాద్ గ్రామానికి చెందిన మానదొడ్డి నాగేశ్వరరావుకు రూ. 5లక్షలు, చెన్నంపల్లి గ్రామానికి చెందిన భాగ్యంకు రూ. 24వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, జిట్టా నగేష్‌యాదవ్, మారెళ్ళ సుధాకర్‌రెడ్డి, అమీనాబాద్ సోమశేఖర్, ఎంబాయి రామాంజనేయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**శిరివెళ్ళ, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, పల్లె గ్రామాలు పచ్చిగా ఉండాలన్నా అది కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని యర్రగుంట్ల మాజీ సర్పంచ్ కమతం పుల్లారెడ్డి, కమతం లక్ష్మిరెడ్డి, సత్తార్ లక్ష్మిరెడ్డిలు పేర్కొన్నారు. శిరువెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో సోమవారం బాబు షూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి తిరిగి తెలుగుదేశం పార్టీ చేపట్టిన మానిఫోస్టో గురించి వివరిస్తూ కరపత్రాతలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక సాధికారిక బస్‌యాత్రను
# విజయవంతం చేయండి : రమేష్

**శిరువెళ్ళ, మేజర్‌న్యూస్ :** నేడు ఆళ్లగడ్డలో జరిగే సామాజిక బస్ యాత్రను విజయవంతం చేయాలని శిరువెళ్ల మండల షోషల్ మీడియా కోఆర్డినేటర్ చీమల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు సాయంత్రం 3.30గంటల నుండి 5.30గంటల వరకు ఆళ్లగడ్డ పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి యందు నిర్వహించు సామాజిక సాధిక యాత్రకు ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజలు, వైయస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరలులు ఈ కార్యక్రమాన్ని విజయవతంతం చేయాలని ఈ సందరక్భంగా ఆయన పిలుపునిచ్చారు.

సూర్య

మంగళవారం 07 నవంబరు 2023

# నియోజకవర్గానికి ఏం చేశారని సామాజిక సాధికార బస్సు యాత్ర చేస్తున్నారు

◆ పార్టీలు పక్కనపెట్టి ఇండిపెండెంట్గా పోటీ చేసేందుకు నేను సిద్ధం, మీరు సిద్ధమా..మాజీ మంత్రి భూమా అఖిలప్రియ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ నియోజకవర్గానికి ఏమి చేశారని సామాజిక సాధికార బస్సు యాత్ర చేస్తున్నారని, ఎవరిని ఉద్ధరించడం కోసమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ వైకాపా నాయకులను ప్రశ్నించారు.సోమవారంఆమె తన కార్యాలయంలో విలేకరుల సమావేశం మాట్లాడుతూ బస్సు యాత్ర ముఖ్యమంత్రి తిరుగుతారని మొదట చెప్పారని ఇప్పుడు బస్సు యాత్ర మంత్రులతో ఎందుకు చేస్తున్నారని ఆమె ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై ఏవిధంగా దాడులు జరుగుతున్నాయో ప్రజలు గమనిస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీ ఆడపిల్లలకు దుల్హన్ పథకం కింద వివాహాలు చేసే వారని ఆ వివాహాలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసేదని, మరి వైసిపి ప్రభుత్వం మైనార్టీలకు దుల్హన్ పథకము ఎందుకు ఇవ్వలేకపోతుందో సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు నిధులు లేక ఏ పనులు చేయలేకపోతున్నారని వైకాపా ప్రభుత్వం పనితీరు ఆ విధంగా తయారైందని ఆమె ఆరోపించారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు ఏమి న్యాయం చేశారో ఈ బస్సు యాత్ర ఎవరికోసం ఎందుకోసం చేస్తున్నారో చెప్పాలని భూమా అఖిలప్రియ డిమాండ్ చేశారు. తనపై జల వనరుల శాఖ ప్రభుత్వ సలహాదారులు గంగుల ప్రభాకర్ రెడ్డి చేసిన విమర్శలకు ఆమె ఘాటుగా స్పందించారు. కేసీ కెనాల్ రైతులకు సాగునీరు లేక ఇబ్బందులు పడుతుంటే వారి బాధలు చూడలేక తాము కలెక్టర్ను కలిసామన్నారు. మీరు మాత్రం ఐఐబి మీటింగ్కు ఎందుకు వెళ్లలేదని ఆమె మాజీ విప్ గంగులను ప్రశ్నించారు. నేను మంత్రిగా ఉన్నప్పుడు కెసి కాలువ వెంట తిరిగి రైతులకు నీళ్లు అందించామని, ఇప్పుడు మీరు ఎందుకు చేయలేకపోతున్నారని అఖిలప్రియ అన్నారు. మా మీద ఢీ కొట్టడానికే మీకు అర్హత ఉండాలని జగన్మోహన్ రెడ్డి మీకు పదవులు ఇచ్చారని మీరు ఏదో చేస్తారని కాదు అది తెలుసుకోవాలని భూమా అఖిలప్రియ అన్నారు. మా తల్లి భూమా శోభనాగిరెడ్డి చనిపోయిన కూడా 18000 ఓట్ల మెజారిటీ తో ప్రజలు తీర్పునిచ్చారని, పార్టీని పక్కనపెట్టి ఇండిపెండెంట్గా పోటీ చేయడానికి నేను సిద్ధమని ఇందుకు మీరు పోటీ చేయడానికి సిద్ధమా అని ఆమె మీ ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారమే జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అధికారులు తప్ప ఎవరూ ఉండకూడదని జీవో ఇచ్చారని మీరు ముందు జీవో చూసి మహిళలతో ఏ విధంగా మాట్లాడాలా అన్నది కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆలోచించి జాగ్రత్తగా మాట్లాడాలని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ ఏద్దేవా చేశారు.

# దారి దోపిడి ముఠా అరెస్ట్ – సొత్తు రికవరీ



మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి

**నంద్యాల క్రైం, మేజర్న్యూస్ :** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే జంటలను, ప్రయాణీకులను టార్గెట్ చేసి వారిపై దాడి చేసి దోచుకునే దారి దోపిడి ముఠాను నంద్యాల జిల్లా పాణ్యం పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి ముందు హాజరు పరచారు. జిల్లా ఎస్పీ మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. జిల్లాలోని నంద్యాల టౌన్, పాణ్యం, బేతంచెర్ల, డోన్ మండలాల పరిధిలో గత కొన్ని నెలలుగా ఈ ముఠా సభ్యులు పలువురిని అడ్డగించి వారిపై దాడి చేసి నగదు, నగలు, మొబైల్ ఫోన్లను దోచుకున్నారన్నారు. ఆగస్టు నెలలో షఫినా జాస్మిన్ తన స్నేహితునితో తమ్మరాజుపల్లె నుంచి సిమెంట్ నగర్కు వెళ్ళే ఘాట్ రోడ్డులో ప్రయాణిస్తుండగా ముఠా సభ్యులైన చెంచు దాసరి వీరయ్య, చెంచుదాసరి రామకృష్ణ, చిగుర్ల గొలుసన్న, నిమ్మల వీరన్న, తోట రాజేష్ , జయంపు సురేష్లు వారిని అడ్డగించి దాడి చేసి మారణాయుధాలతో చంపుతామని బెదిరించి 3 తులాల బంగారు ఆభరణాలు, సెల్ ఫోన్లు, రూ. 5 వేల నగదును దోచుకున్నారు. దోపిడికి గురైన బాధితులు పాణ్యం పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా ఎస్పీ రఘువీర్రెడ్డి ఆదేశాల మేరకు పాణ్యం సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై అశోక్, గడివేముల ఎస్సై బిటి వెంకట సుబ్బయ్యను ప్రత్యేక బృందాలుగా ఏర్పరచి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం నిందితులు తమ్మరాజుపల్లె సమీపంలోని రాజస్థాన్ బడా వద్ద ఉన్నారన్న సమాచారంతో దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి బంగారం, మొబైల్ ఫోన్లు, దాడికి పాల్పడిన మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై గతంలో చాలా కేసులు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రయాణికులు ద్విచక్ర వాహనాల్లో ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రాత్రిపూట ప్రయాణాలు చేయరాదని జిల్లా ఎస్పీ సూచించారు. సమావేశంలో ఎఎస్పీ వెంకట రాముడు, నంద్యాల టౌన్ డిఎస్పీ మహేశ్వరరెడ్డి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో పల్లెటూళ్ళు..

★ మట్టి రోడ్లతో గ్రామీణా ప్రాంతాల వాసులు ఇబ్బందులు
★ మౌళిక సదుపాయాలు కరువు..
★ గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించని పాలకులు,అధికారులు



అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న హోన్నూర్ గ్రామం

**హొళగుంద,మేజర్న్యూస్:** భారత దేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్ళు గడిచినా పల్లేటూళ్ళు అభివృద్ధికి ఆమడ దూరంలో మొగ్గుతున్నాయి. హొళగుంద మండలం కర్నూల్ జిల్లా కేంద్రానికి 135 కిలో మీటర్ దూరంలో కర్ణాటక ప్రాంతానికి అతిదగ్గరలోఉంది.హొళగుంద మండలానికిపలువురుఎప్పుడో పేరు పెట్టారు.అది వెనకబడిన మండలం అని.అన్న మాట వాస్తవమే సుమా..అభివృద్ధి చెందక మం డలం అన్ని విధాలుగా వెనకబడి ఉంది.మండలానికి సరైనా రోడ్లు లేవు.ఉంటే ఆవి గతులు పడి ఆధ్వాన్నంగా మారాయి.మౌళిక సదుపాయాలు కరువు అయ్యాయి.మండల పరిధిలోని హోన్నూర్ గ్రామం కర్ణాటక సరిహద్దులో హగరి వేదావ తి నది తీరంలో ఉంది.హోన్నూర్ గ్రామ పంచాయితీ ఆయితే మజరా గ్రామాలు నాగరకన్వి,హోన్నూర్ క్యాంఫ్ గ్రామాలు ఉన్నాయి.ఆ గ్రామాలకు కనీస సౌకర్యా లు కరువు అయ్యాయి.సరైనా రోడ్డు మార్గం లేదు.మట్టి రోడ్డు కావడంతో గతుకు లు పడి ఆధ్వాన్నంగా మారాయి. వర్షం వస్తే బురద గుంటలుగా తలపిస్తాయి. గ్రామానికి బస్సుల సౌకర్యాలు లేక పోవడంతో ఆ గ్రామాల ప్రజలు ఎడ్ల బండిలలో,ట్రాక్టర్లో,ద్విచక్ర వాహనాలో మండల కేంద్రానికి వెళ్ళాల్సిన పరిస్థితి దాపరించింది.గ్రామ ముఖద్వారంలో పెంట దిబ్బలు స్వాగతం పలుకుతాయి. వీధులలో పారిశుద్ధ్యం లోపించి ఉన్నాయి.వైద్యా సదుపాయానికి ఇబ్బందులు పడుతూ పట్టణ ప్రాంతాలకు వెళ్ళాల్సిందే.ఆదేవిధంగా హొళగుంద గ్రామపంచాయితీలోని మజరా గ్రామమైన కడ్లేమాగి,నెరణికి తాండ గ్రామ పంచాయితీలో మజరా గ్రామమైన కొత్తపేట ఇతర గ్రామీణా ప్రాంతాల దుస్థితి చెప్పనక్కర లేదు.హోన్నూర్,నాగరకన్వి, హోన్నూర్క్యాంఫ్ గ్రామాలను పాలకులు, అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.ఆ గ్రామాల పరిధిలో పలువురు ఇసుక దందాను యధేచ్ఛాగా నిర్వహిస్తు దనార్జంగా లబ్దిపోందుతున్నారే గానీ గ్రామాల అభివృద్దిని మాత్రం గాలికి వదిలేశారని ప్రజలు విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు గ్రామాలపై దృష్టి సారించి అభివృద్దిని చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్న గ్రామ మట్టి రోడ్డు దుస్థితి

# స్పందనకు విశేష స్పందన



సమస్యలు తెలుసుకుంటున్న దృశ్యం

**కర్నూలు క్రైమ్, మేజర్న్యూస్:** నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్ ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. స్పందనకు మొత్తం 89ఫిర్యాదులు వచ్చాయి. వాటిలో

**కొన్ని ఫిర్యాదులు..!**

– హైదరాబాద్ టెక్ మహేంద్ర కంపెనీలో ఉద్యోగాలు ఇప్పిస్తామని కర్నూలు అమ్మ హాస్పిటల్ దగ్గర ఉన్న అయేషా సాఫ్ట్వేర్ సొల్యూషన్స్ నిర్వహిస్తున్న మహబూబ్బాష మొత్తం 15మంది దగ్గర నుంచి రూ.50వేలు తీసుకొని మోసం చేశారని కర్నూలు సి.క్యాంపుకుచెందిన లక్ష్మినారాయణ రెడ్డి ఫిర్యాదు చేశారు.

– కర్నూలు పాతబస్టాంలో ఉన్న నా షాపును బాడుగకు తీసుకున్న నాగేంద్రుడు అతని కుమారుడిపై అక్రమంగా రిజిస్టర్ చేయించి మోసం చేశాడని కర్నూలుకు చెందిన గురునాథ్ ఫిర్యాదు చేశారు.

– మా పట్టా పొలంలో దారి ఇవ్వకుండా కొందరు వ్యక్తులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని దేవనకొండకు చెందిన సరస్వతమ్మ ఫిర్యాదు చేశారు.

స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ టి.సర్కార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జునరావు, సీఐలు పాల్గొన్నారు.

# భార్యను వేధించిన కేసులో జైలు,జరిమాన



ముద్దాయిని జైలుకు తరలిస్తున్న పోలీసులు

**కర్నూలు,క్రైం మేజర్న్యూస్ :** అలంపూర్ మండలం కాశాపురం గ్రామానికి చెందిన ముక్తార్బాషా అనే వ్యక్తికి కర్నూలు ఫోర్తు–ఏ డిజే కోర్టు 5 సంవత్సరాల జైలు శిక్ష,రూ. 50వేలు జరిమాన విధించినట్లు వన్టౌన్ సి.ఐ పవన్కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు కర్నూలుకు చెందిన ముక్తార్బాషా భార్య తనను తన భర్త చిత్రహింసలకు గురి చేసి వేధిస్తున్నాడని 2017 సం,,లో భర్త పై వన్టౌన్లో ఫిర్యాదు చేసింది.ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు మొదలు పెట్టార ని తెలిపారు.విషయం తెలుసుకున్న నిందితుడు పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని తెలిపారు.కాశాపురంలో ముక్తార్బాషా ఉన్నాడన్న సమాచారం పోలీసులకు అందడంతో సోమవారం అతనిని పట్టుకొని వచ్చి కోర్టులో హాజరుపర్చగా కర్నూలు ఫోర్తు–ఏ డిజే కోర్టు జడ్జి ప్రతిభాదేవి హైకోర్టు ఉత్తర్వుల మేరకు నిందితుడికి 5 సంవత్సరాల జైలు శిక్ష,రూ.50వేలు జరిమాన విధించినట్లు తెలిపారు.కోర్టు ఆదేశాల మేరకు ముద్దాయిని పంచలింగాల వద్ద ఉన్న జైలుకు తరలించినట్లు వన్టౌన్ సి.ఐ పవన్కుమార్ తెలిపారు.

# వాడిపడేసిన ఇంజెక్షన్లు వంకలో ప్రత్యక్షం..

– నిబంధనలు తూచ్.. – ఆర్ఎంపీ డాక్టర్ల నిర్వాహకం – చర్యలు ఏవీ...



కౌతాళం సమీపంలోని వంకలో వాడిపడేసిన ఇంజెక్షన్లు

**కౌతాళం, మేజర్న్యూస్:** వాడిపడేసిన ఇంజెక్షన్లను ఎక్కడ పడితే అక్కడ పారవేయరాదని ప్రభుత్వం నిబంధనలు విధించింది. కానీ ఈ నిబంధనలను కొందరు ఆర్ఎంపీ డాక్టర్లు తమకేమీ పట్టవన్నట్టు వ్యవహరిస్తున్నారు. దీంతో పలువురు చిన్నారులు వాటిని ఆడుకునేందుకు వినియోగించుకుంటున్నారు. ఆ చిన్నారులు ఆ సూదులను ముట్టుకొని అనారోగ్యాలబారిన పడే ప్రమాదం ఉంది. వివరాల్లోకి వెళితే..కౌతాళం గ్రామ సమీపంలోని వంకలో కుప్పలు, తెప్పలుగా వాడిపడేసిన ఇంజెక్షన్లు దర్శనమిచ్చాయి. వీటిని ఆర్ఎంపీ డాకర్ట్లే వాడిపడేసి ఉంటారని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఒకరికి ఇంజెక్షన్ వేసిన తర్వాత దాని ని నిర్వీర్యం చేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా ఇలా ఎక్క డ పడితే అక్కడ ఉపయోగించిన ఇంజెక్షన్లు దర్శనమిస్తుండడంతో ప్రజలు ఆందోళన చెందుతు న్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉపయోగించిన ఇంజెక్షన్లను ఎక్కడ పడితే అక్కడపడేయకుండా సంబంధిత ఆర్ఎంపీ డాక్టర్లపై చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.

# అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తులకు జైలు శిక్ష

**నంద్యాల క్రైం, మేజర్న్యూస్ :**

పట్టణంలో మద్యం సేవించి అసభ్యంగా ప్రవర్తిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ముగ్గురికి సోమవారం నంద్యాల సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రాంభూపాల్రెడ్డి జైలు శిక్ష విధించారు. పట్టణంలోని విశ్వనగర్ గాయత్రి దేవాలయం వద్ద టూ టౌన్ పోలీసులు గస్తీ తిరుగుతుండగా అడ్డాకుల వెంకట రమణ, ఆవుల జయచంద్ర, షేక్ బషీరుల్లా అనే వ్యక్తులు అతిగా మద్యం సేవించి మహిళలను కించ పరచే విధంగా రోడ్డుపై వచ్చి పోయే వ్యక్తులను తిడుతూ అసభ్యంగా ప్రవర్తించారు. టూ టౌన్ సీఐ ప్రభాకర్రెడ్డి సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి న్యాయ స్థానంలో హాజరు పరచగా జడ్జి అడ్డాకుల వెంకట రమణకు 15, ఆవుల జయచంద్రకు 5 రోజులు, బషీరుల్లాకు 7 రోజులు జైలు శిక్ష విధించారు.